కాంగ్రెస్‌ను బ్రిటిష్ వారు ఎలా వుండాలనుకున్నారంటే, 1) తన పరిపాలనను, ప్రయోజనాలను కాపాడుకోవటానికి, విప్లవ తరంగాన్ని వంతెనెలా నిలబెట్టటానికి, బూర్జువా వర్గంతో రాజీపడుతూ కొన్ని హక్కులు, సదుపాయాలు కలిగించడం కోసం కాంగ్రెసును వాడుకుంది. 2) అంతేగాక పెరుగుతున్న విప్లవ శక్తులలో మధ్యతరగతివారు ప్రజలు చేరకుండా ఈ మధ్యతరగతివారు తమ గోడును వెళ్ళబోసుకోవటానికి ఒక వేదికగా బ్రిటీషు పాలకులు సృష్టించినదే ఈ కాంగ్రెసు. 3) బ్రిటీషు వారి చర్యల పట్ల దినదిన ప్రవర్తమానమైన బ్రహ్మాండమైన శక్తులను సేఫ్టీ వాల్వ్‌గా (Safety valve) కాంగ్రెసును నిర్మించారు. 4) ఉధృతమవుతున్న ప్రజా వుద్యమానికి వ్యతిరేకంగా నిలిపి, బ్రిటీషు పాలనను పరిరక్షించడం కోసం ఈ కాంగ్రెసును సృష్టించారు.

## 9) భారత ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వహించిన బడా బూర్జువావర్గం యొక్క స్వరూప స్వభావాలేమిటి ?

భారత ప్రజాస్వామిక విప్లవ నాయకత్వం కాంగ్రెస్ సంస్థ పేరుతో మన దేశంలోని బడా బూర్జువావర్గం చేతుల్లోకి వచ్చింది. మనదేశాన్ని శతాబ్దాలపాటు విచ్చలవిడిగా దోచుకోవటంలో ఈ బడా బూర్జువా వర్గమంతా సామ్రాజ్యవాదులకు సేవ చేసినవారే. వారి సేవకే అంకితమై, వారి దయాదాక్షిణ్యాల క్రింద వారి పోషణలో పెరిగి పెద్దవాళ్ళయిన వీరే ఈనాడు భారతదేశంలో బడా బూర్జువా వర్గంగా చెలామణి అవుతున్నారు. కాంగ్రెస్ సంస్థ పేరుతో ప్రజాస్వామిక విప్లవం మీద వారి నాయకత్వం స్థిరపడిన తర్వాత అనేక చిన్న చిన్న పోరాటాలతోపాటు 1920 తర్వాతను, 1930 తర్వాతను దేశవ్యాప్తమైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను నిర్వహించారు. సామ్రాజ్యవాదం పట్ల అశేష రైతాంగంలోనూ, తదితర పీడిత ప్రజానీకంలోనూ తీవ్రతరమౌతున్న అసంతృప్తినీ, అలముకుంటున్న విప్లవజ్వాలలను సంఘటితపరచి సామ్రాజ్యవాదాన్ని బెదిరించడం ద్వారా తమ వర్గానికవసరమైన రాయితీలను సంపాదించుకోవాలన్నదే వారి ప్రయత్నం. ప్రజాస్వామిక విప్లవంలో తమకు ఏర్పడిన నాయకత్వాన్ని అందుకే వారు వినియోగించుకున్నారు. వారి లక్ష్యాన్ని సాధించటానికే అంకితమైంది. కాంగ్రెస్ సంస్థ. అందువల్లనే మనదేశంలో కాంగ్రెస్ నాయకత్వం క్రింద జరిగిన ఏ పోరాటంలోనూ ఆయుధాల ప్రసక్తే రాలేదు. పైపెచ్చు పీడిత ప్రజానీకంలో సహజంగా వున్న పోరాట



# భారత ప్రజాస్వామిక విప్లవోద్యమం

## (అధ్యయన తరగతుల సిలబస్)

# ప్రశ్నలు

1) బ్రిటీషు పరిపాలనకు పూర్వం భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ ఏమిటి ?

2) భారతదేశం బ్రిటీషు వలసగా మారిన తరువాత దేశం యొక్క సామాజిక, ఆర్థిక జీవనంలో వచ్చిన ప్రధాన మార్పులేమిటి ?

3) 1857 వరకు దేశంలో కొనసాగిన ముఖ్యమైన రైతాంగ తిరుగుబాట్లు ఏవి? వాటి ప్రాధాన్యత యేమిటి ?

4) 1857లో ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామం జరగటానికి దారితీసిన పరిస్థితులు వివరింపుము?

5) ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామక్రమాన్ని క్లుప్తీకరించండి ?

6) భారతదేశంలో రైతాంగ పోరాటాలు విఫలం కావటానికి, 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం విఫలం కావటానికి గల కారణాలు ఏమిటి?

7) భారతదేశంలో బ్రిటీష్‌వారి పునరజ్జీవనానికి సంబంధించిన ప్రధాన అంశాలేమిటి ?

8) 1885 బూర్జువా వర్గ నాయకత్వంలో జాతీయ కాంగ్రెస్ అవతరణకు దారి తీసిన పరిస్థితులేమిటి ?

9) భారత ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వహించిన బడాబూర్జువా వర్గం యొక్క స్వరూప స్వభావాలేమిటి ?

10) భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో టెర్రరిస్టు ఉద్యమకారుల పాత్ర ఏమిటి?

11) బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలోని వివిధ దశలను వివరింపుము ?

| | | |
|---|---|---|
| 1. | మొదటి వెల్లువ | 1905-1910 |
| 2. | రెండవ వెల్లువ | 1919-1922 |
| 3. | మూడవ వెల్లువ | 1930-1934 |
| 4. | క్విట్ ఇండియా ఉద్యమం | 1942 |
| 5. | యుద్ధానంతర విప్లవవెల్లువ | |

12) 1947లో అధికార మార్పిడి ఏ పరిస్థితులలో జరిగింది ?



6) ఆవిరి యంత్రాల ద్వారా యూరపుకు మార్గం సులభమైంది.

7) భూమిపై వ్యక్తిగత ఆస్తి ఏర్పడటం వలన మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడం ప్రారంభమైంది.

8) మధ్యతరగతి వుద్యోగవర్గం : రైల్వే, రవాణా, తంతి తపాల, పరిపాలనా తదితర రంగాలలో వుద్యోగవర్గం పెరగడం.

9) ఆధునిక కార్మికవర్గం ఆవిర్భవించడం అన్నిటికన్నా ముఖ్యంగా రైల్వేలు, తదితర ఆధునిక పరిశ్రమల వలన కార్మికవర్గం ఆవిర్భవించి విప్లవ శక్తిగా తయారుకావడం జరిగింది.

## 8) 1885 బూర్జువావర్గ నాయకత్వంలో జాతీయ కాంగ్రెసు అవతరణకు దారితీసిన పరిస్థితులేమిటి?

కాంగ్రెసు పార్టీ అవతరణకుముందే ప్రజలలో జాతీయభావం అనేక రూపాల్లో వ్యక్తమైంది. 1823లో ఏర్పడిన 'బ్రహ్మ సమాజము', 1843లో బెంగాల్‌లో ఏర్పడిన 'బ్రిటిష్ ఇండియా సొసైటి', 1851లో ఏర్పడిన 'బ్రిటీష్ ఇండియా అసోషియేషన్' అలాంటివే. ఇవన్నీ భూస్వామ్య హక్కులను కాపాడేవిగా వుండేవి. వీటికి భిన్నంగా చదువుకున్న మధ్యతరగతి ప్రాతినిధ్యం వహించే 'ఇండియన్ అసోషియేషన్' పేర 1875లో సురేంద్రనాధ్ బెనర్జీ స్థాపించారు. 1883లో 'ఇండియన్ అసోషియేషన్' అఖిల భారత మహాసభ జరిగింది. దీని సభ్యులు సంస్థల జాతీయ పార్లమెంట్ మొదటిదశగా భావించారు. అంటే అప్పటికే భారత జాతీయ కాంగ్రెసు బీజాలు పడ్డాయి. అనివార్యంగా ఉద్భవించి అభివృద్ధి చెందే ఈ వుద్యమాన్ని ముందుగానే ఊహించిన బ్రిటిషు ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంది. 1870లలో భయంకర క్షామాలు, బాధలు, అశాంతి వ్యాపించాయి. ఈ కాలంలో 70 లక్షలకు పైగా ప్రజలు ఈ కరువుకాటకాల్లో దుర్మరణం చెందారు. దక్కన్ తిరుగుబాటు ఈ కాలంలోనే జరిగింది. ఈ పెరుగుతున్న అశాంతి, తిరుగుబాట్లు, ఇవన్నీ మధ్యతరగతి నాయకత్వాన జాతీయ విప్లవానికి దారి తీస్తాయనే భయంతో బ్రిటీష్ వారు వారి ఉన్నతాధికారుల్లో ఒకరైన హ్యూమ్‌ని జాతీయ కాంగ్రెస్‌కు ప్రేరేపించింది. తదనుగుణంగా 1885 డిసెంబర్ 28న జాతీయ కాంగ్రెసు బొంబాయిలో ఏర్పడింది.

విప్లవం యొక్క ఆవశ్యకతను, అనివార్యతను వ్యక్తంచేసిన సంఘటనలే. దేశ వ్యాప్తమైన సంఘటితమైన మొట్టమొదటి సాయుధ విప్లవం 1857లో జరిగింది. ఫ్యూడల్ రాజులైన సంస్థానాధిపతులనుండి బ్రిటీషువారి ఆధిపత్యం క్రిందనున్న భారతీయ సైన్యం, అశేష రైతాంగం వరకు ఆ విప్లవంలో పాల్గొన్నారు. ప్రథమ భారత స్వతంత్ర్య యుద్ధంగా పిలువబడే ఆ పోరాటమే మనదేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగానూ, సంఘటితంగానూ కొనసాగుచున్న ప్రజాస్వామిక విప్లవానికి ఆరంభమని చెప్పవచ్చు. అనేక యితర కారణాలతోపాటు ప్రధానంగా ఫ్యూడల్ సంస్థానాధిపతుల నాయకత్వం మూలంగా ఆ పోరాటం విఫలమైంది.

## 7) భారతదేశంలో బ్రిటీష్ వారి పునరుజ్జీవనానికి సంబంధించిన ప్రధాన అంశాలేమిటి?

1) రాజకీయ ఐక్యత : పాలనాపరంగా దేశం మొత్తాన్ని ఒకటిగా చేయడం వలన ప్రజలలో సామ్రాజ్యవాద వ్యతిరేక భావనే దేశ సమైక్యతకు, ఒక సమిష్టి జాతీయ దృకృథం ఆవిర్భవించటానికి కారణభూతమైనది.

2) యూరోపియన్ శాస్త్ర విజ్ఞానం : ఉన్నత విద్య, నూతన భావాల వ్యాప్తి వలన హేతువాద, ప్రజాస్వామిక జాతీయవాద రాజకీయ దృక్పథం అలవర్చుకోవటానికి; యూరోపియన్ సమకాలీన ఉద్యమాలను అధ్యయనం చేయటానికి అవకాశం ఏర్పడింది. వాటి నుండి ఉత్తేజం పొందటానికి తోడ్పడింది.

3) టెలిగ్రామ్, ఏకీకృతమైన తపాలా వ్యవస్థ, రైలు మార్గాలు : దేశంలోని వివిధ ప్రాంతాలను కలిపాయి. ముఖ్యంగా వివిధ ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలు ఏర్పరచుకోవటానికి ఉపయోగపడింది.

4) పత్రికల ప్రచారం : ఆధునిక, ఆర్థిక, సామాజిక భావాలను ప్రజలలో వ్యాప్తి చేయటానికి, అఖిల భారత జాతీయ చైతన్యాన్ని కల్గించటానికి, ప్రజలను సమైక్యం చేయడానికి తోడ్పడ్డాయి.

5) రైల్వేల వలన దాని అనుబంధ పరిశ్రమలతో పాటు ఇతర ఇంజనీరింగ్ తదితర ఆధునిక పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి.



13) కమ్యూనిస్టు పార్టీ అవతరణ, పెంపుదల, విఫలత ఏమిటి?

14) నూతన ప్రజాస్వామిక విప్లవ మనగానేమి ? మావో వివరణను వివరించి, అది మన దేశానికి అన్వయింపబడిన క్రమాన్ని వివరించండి?

15) నక్సల్బరీ పోరాటం యొక్క ప్రాముఖ్యత యేమిటి ? ప్రజాస్వామిక విప్లవానికి రివిజనిస్టుల విద్రోహం, ఫలితంగా భారత కమ్యూనిస్టు పార్టీ(మా-లె) అవతరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి ?

16) నేటి భారత సామాజిక వ్యవస్థను అర్థవలస - అర్థభూస్వామ్య వ్యవస్థగా పిలుస్తున్నాం. ఎందుచేత ?

17) వ్యవసాయ విప్లవ మనగా నేమి ?

18) భారత దేశంలో విప్లవ యుద్ధానికి ముఖ్యమైన స్వాభావిక లక్షణాలు ఏవి? వాటిలో విప్లవానికి అనుకూలమైన లక్షణాలు ఏవి ? అననుకూలత నుండి అనుకూలతగా మార్చుకోవలసిన లక్షణాలు ఏవి ?

19) భారత సమాజంలోని నేటి మౌలిక వైరుధ్యాలు ఏవి? ప్రస్తుత పరిస్థితులలో వాటిలో ప్రధాన వైరుధ్యం ఏమిటి ?

20) అర్థవలస-అర్థఫ్యూడల్ వ్యవస్థలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే ఎందుకు చేపట్టాలి ?

21) మనదేశంలో కులసమస్య స్వభావం, అందుకు పరిష్కారమార్గం ఏమిటి?

22) బహుజాతులకు నిలయమైన మనదేశంలో పెంపొందుతున్న జాతుల సమస్యకు సరైన పరిష్కారమార్గం ఏమిటి ?

23) భారత సమాజంలోని వివిధ వర్గాలను పేర్కొని, అవి నూతన ప్రజాస్వామిక విప్లవంలో నిర్వర్తించగలిగే పాత్రను వివరింపుము ?

24) నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యూహాన్ని వివరించండి?

25) ప్రజాపంథా యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

26) నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఐక్య సంఘటనయొక్క స్వరూప స్వభావాలేమిటి ?

27) నూతన ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమాన్ని వివరించండి ?

## 1) బ్రిటీషు పరిపాలనకు పూర్వం భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ ఏమిటి?

బ్రిటీషు వాళ్ళు మనదేశాన్ని ఆక్రమించుకొనకముందు, మన దేశంలో గ్రామీణ వ్యవస్థ చాలా బలీయంగా వుంది. ఆనాటి స్వయం సంపూర్ణ ఆర్థిక విధానం, భారతీయ వ్యవసాయ పరిస్థితి, ఆ గ్రామ వ్యవస్థ బలీయమయిన పునాదులతో మనగలగటానికి కారణం. ఎన్ని ఫ్యూడల్ సామ్రాజ్యాలు మారినా, ఎన్ని రాజవంశాలు మారినా గ్రామీణ వ్యవస్థ మాత్రం చెక్కుచెదరకుండా మనగలిగింది.

చేతి వృత్తులు వ్యవసాయం నుండి వేరైన తరువాత, ప్రధాన జీవనోపాధి అయిన వ్యవసాయం నిరాటంకంగా సాగటానికి, ఆహారంతో పాటు మానవుని మనుగడకు అవసరమైన తదితర వస్తువులను, ఉదాహరణకు బట్టలు, వంట పాత్రలు వగైరా సమకూర్చిపెట్టడానికి వివిధ వృత్తుల వారు కూడా ప్రతి గ్రామానికి అవసరమైనారు. అలా వున్నప్పుడే ఆ గ్రామం స్వయం సమృద్ధం కాగలదు. ఆ వ్యవస్థలో వున్న ప్రతి వృత్తివారు మిగిలిన వృత్తుల వారందరి పోషణకు బాధ్యత వహించారు. దయాదాక్షిణ్యాలతో ఇచ్చి పుచ్చుకోవడం కాదది. అది ఒక సామాజిక, ఆర్థిక బాధ్యత. ఉదాహరణకు వ్యవసాయ వృత్తిలో వున్నవారు ఆ గ్రామంలో వున్న మిగిలిన వృత్తుల వారికి అవసరమైన తిండి గింజలు ఇస్తే ఆ వృత్తుల వారందరు వ్యవసాయ వృత్తిలో వున్నవారికి అవసరమైన బట్టలు, వంటపాత్రలు, వ్యవసాయపు పనిముట్లు వగైరాలు అన్నీ అందిస్తారు. అది ఒక సామాజిక బంధం. ఒక నిర్ణీతమైన ఆర్థిక కట్టుబాటు. ఎన్ని రాజవంశాలు మారినా ఆ వ్యవస్థ దెబ్బతినకుండా వుండటానికి వివిధ వృత్తుల వారి మధ్య ఏర్పడిన ఆ బలమైన ఆర్థిక, సామాజిక సంబంధాలే కారణం.

అయితే ఈ స్వయం సంపూర్ణ ఆర్థిక విధానంలో జరిగే వుత్పత్తి అంతా ఒక వైపు వుత్పత్తిలో పాల్గొనే రైతాంగం, చేతి వృత్తులవారు; మరోవైపు వారిని రాబందుల్లా పీక్కుతినే రాజులు, సామంత రాజులు, భూస్వామ్య వర్గాలు అనుభవించడానికి మాత్రమే ఉద్దేశించబడింది. ఆ వుత్పత్తి మారకం కొరకు, అంటే వ్యాపారం కొరకు ప్రధానంగా వుద్దేశింపబడలేదు. రైతాంగం పండించే పంటలో అత్యధిక భాగం భూమి కౌలు రూపంలోగానీ, ప్రభుత్వ సిబ్బంది ఖర్చుల క్రింద వసూలు చేయబడే పన్నులు, నజరానాలు మొదలైన రూపాల్లోగానీ భూస్వామ్య పరిపాలక



కసి తీర్చుకున్నారు. బ్రిటీషు ప్రభుత్వం నెలకొల్పిన న్యాయస్థానాలు, తహశీలు కచేరీలు, ఠాణాలు, రెవిన్యూ రికార్డులను ప్రజలే ధ్వంసం చేశారు. కోశాగారం, ఆయుధాగారం లూటీ చేశారు. సిపాయిలకు కావలసిన సదుపాయాలు కల్పించారు. తిరుగుబాటులో పాల్గొనని సిపాయిలను ప్రజలు వెలివేశారు. ప్రజల దాడికి గురయ్యిన బ్రిటీష్ వారు, ప్రజల గ్రామాలను తగులబెట్టడం, మూకుమ్మడిగా హత్య చేయడం, బహిరంగంగా వురి తీయడం లాంటి క్రూర చర్యలు ఎన్ని తీసుకున్నప్పటికీ ప్రజల మనోస్థయిర్యాన్ని నిర్వీర్యపరచలేక పోయారు. సిపాయిలుగాని, ప్రజలుగాని తమ చివరి నెత్తురుబొట్టు వరకు వీరోచితంగా పోరాడారు.

మే 10 నుండి సెప్టెంబర్ 20 వరకు ఢిల్లీ తిరుగుబాటుదార్ల వశమై వుండింది. ఈ పోరాటంలో చేరి నాయకత్వం వహించిన ఫ్యూడల్ సంస్థానాధీశులైన నానాసాహెబ్, అయోధ్య బేగం, ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్ సింగ్, మౌలీ అహ్మదుల్లా లాంటి నాయకులు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారు. జరిగిన యుద్ధాల్లో లక్షలాది రైతాంగం పాల్గొనింది. 1857 మొదటి నెలల్లో ప్రారంభమైన దేశవ్యాపిత తిరుగుబాటు 1859 ఏప్రిల్ 15న తాంతియాతోపేను వురివేయడంతో ముగిసింది. దేశవ్యాపితంగా రెండు సం॥లకు పైగా ఈ బ్రిటీష్ వ్యతిరేక ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం సాగింది. ఏ తూటాలనైతే తాము అసహ్యించుకున్నారో ఆ తూటాలనే నిస్సంకోచంగా బ్రిటీష్ వారిని ఎదిరించటానికి ఉపయోగించారు.

## 6) భారతదేశంలో రైతాంగ పోరాటాలు విఫలం కావటానికి, 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం విఫలం కావటానికి గల కారణాలు ఏమిటి?

సామ్రాజ్యవాదుల దోపిడీ తీవ్రతరమయ్యేకొలదీ అనేక రైతాంగ తిరుగుబాట్లు జరిగాయి. నిర్దిష్టమైన లక్ష్యంలేని కారణంగానూ, సమర్థవంతమైన అంటే సామాజిక పరిణామక్రమాన్ని అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా తుది వరకు నడపగలిగిన నాయకత్వం లోపించిన కారణంగానూ, అవన్నీ కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రం పరిమితమై దెబ్బతిన్నాయి. వాటికి దేశవ్యాప్తమైన స్వరూపమూ, స్వభావమూ ఏర్పడలేదు. అయినా వాస్తవానికి అవన్నీ ప్రజాస్వామిక

పై ప్రధాన కారణాలతోపాటు బ్రిటీషువారు భారతీయుల మతం, విద్య, సాంస్కృతిక, పాలనా వ్యవహారాల్లో తలదూర్చడం లాంటి తదితర కారణాలు కూడా ఈ దేశవ్యాపిత తిరుగుబాటుకు కారణమయ్యాయి.

## 5) ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామక్రమాన్ని క్లుప్తీకరించండి ?

దేశవ్యాపితమైన, సంఘటితమైన మొట్టమొదటి సాయుధ విప్లవం 1857లో జరిగింది. ఫ్యూడల్ రాజులైన సంస్థానాధిపతుల నుండి బ్రిటీషు వారి ఆధిపత్యం క్రిందనున్న భారతీయ సైన్యం, అశేష రైతాంగం వరకు ఆ విప్లవంలో పాల్గొన్నారు. ప్రథమ భారత స్వతంత్ర్య యుద్ధంగా పిలువబడే ఆ పోరాటమే మన దేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగానూ, సంఘటితంగానూ కొనసాగుతున్న ప్రజాస్వామిక విప్లవానికి ఆరంభమని చెప్పవచ్చు.

1857 జనవరి 22న కలకత్తాకు కొద్దిదూరంలోని బారక్‌పూర్‌లోని సైనికుల తిరుగుబాటుతో ప్రారంభమై బర్హాంపూర్, అలహాబాద్, ఆగ్రా, అంబాల, లక్నో, అయోధ్యలకు విస్తరించింది. యావత్తు బెంగాల్ సేన తిరుగుబాటు చేసింది. రోహిల్‌ఖండ్, బుందేల్‌ఖండ్, మధ్య భారత్, తూర్పు పంజాబ్‌లోని బ్రిటీష్ ఆధిపత్యాన్ని త్రిప్పికొట్టారు. మీరట్ తదితర ప్రాంతాలలో బ్రిటీష్ ఆఫీసర్లను చంపివేసి, కంటోన్మెంట్స్‌ను తగులబెట్టి, కనబడ్డ ఇంగ్లీషువాళ్ళను చంపివేస్తూ ఢిల్లీకి ప్రయాణమయ్యారు. మే 9న ఢిల్లీని స్వాధీనపరుచుకుని రెండవ బహదూర్‌షాను భారత చక్రవర్తిగా ప్రకటించడంతో తిరుగుబాటు ఒక ముఖ్యమైన మలుపు తిరిగింది. ఉత్తరాన పంజాబ్ మొదలు, దక్షిణాన నర్మద వరకు తూర్పున బీహార్, బెంగాల్ రాష్ట్రమంతటనూ, పశ్చిమాన రాజస్థాన్ వరకు గల విశాల భూభాగంలో తిరుగుబాటు విజృంభించిసాగింది.

భారత సిపాయిలు బ్రిటీష్ అధికారాన్ని బ్రద్దలుకొట్టటానికి సిద్ధమైన క్షణం నుండి సామాన్య ప్రజలు సాయుధులై విజృంభించారు. అనేకచోట్ల సిపాయిల కన్న ముందే ప్రజలు ఆయుధాలు ధరించి తిరుగబడ్డారు. రైతాంగం, చేతివృత్తులవాళ్ళు, పట్టణ ప్రజానీకం తిరుగుబాటుదార్లతో చేరిపోయారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లాంటి తదితర స్థలాలలో వడ్డీ వ్యాపారస్థులపై, పాత జమీందారులపై ప్రజలు దాడిచేసి తమ



వర్గాలు నిలువు దోపిడీ చేసేవారు. కుల వివక్షణ దారుణంగా అమలుపరచబడుతుండేది. రైతులతో వెట్టిచాకిరీ చేయించుకునేవారు. వాస్తవానికి అలాంటి రైతులు అర్థ బానిసలు మాత్రమే. అలాంటి ఆర్థిక విధానంలో దారుణమైన దోపిడీకి గురి అవుతున్న రైతాంగం అనేక తిరుగుబాట్లు చేసింది. ఆ రైతాంగ తిరుగుబాట్లన్నీ ఒక రాజు పోయి మరొక రాజు సింహాసనమెక్కటానికే ప్రధానంగా తోడ్పడ్డాయి.

ఈ విధంగా ఎందరు రాజులు మారినా ఆర్థిక విధానం యొక్క స్వయం సంపూర్ణతత్వ లక్షణం మాత్రము కించిత్తుకూడా మారలేదు. అందువల్ల ఉత్పత్తి విధానములోగాని, ఉత్పత్తి శక్తులకు మధ్యగల పొంతనలోగాని చెప్పుకోతగ్గ మార్పులు రాలేదు.

సామాజిక అవసరాల పెరుగుదలతో క్రమంగా చేతి వృత్తులకు, వ్యవసాయానికి మధ్య శ్రమ విభజన జరిగింది. చేతి వృత్తులలో ప్రావీణ్యం పెరిగింది. చిన్న చిన్న కార్ఖానాలు వెలిశాయి. అక్కడ, చిన్నస్థాయిలోనే అయినా మార్కెటు కొరకే ఉద్దేశింపబడిన సరుకుల ఉత్పత్తి ఆరంభమయింది. అంటే ఫ్యూడలిజం యొక్క గర్భంలోనే సరుకుల ఉత్పత్తి విధానం అంటే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం మొలకెత్తింది. సమాజంలో వర్తక పెట్టుబడిదారీవర్గం (మర్కంటైల్ కేపటలిస్టు క్లాస్) కూడా ఆవిర్భవించింది. ఫ్యూడల్ ప్రభువుల నుండి నూతన ఉత్పత్తి శక్తులకు ప్రోత్సాహం లభించని కారణంగా వాటి అభివృద్ధి కూడా చాలా నెమ్మదిగానే జరిగింది. ఆ మేరకు పాలక వర్గాలకూ నూతన శక్తులకూ మధ్య వైరుధ్యము ఆరంభమయింది. మరికొంతకాలంపాటు బ్రిటీషు వారు మనదేశాన్ని ఆక్రమించుకొని వుండకపోతే మనదేశంలోనే నూతనంగా ఆవిర్భవించిన పెట్టుబడిదారీ శక్తులకూ, ఫ్యూడల్ రాచరికానికి మధ్య వైరుధ్యం తీవ్రతరమై వుండేది. తప్పకుండా వారు దారుణమైన దోపిడీతో సతమతమవుతూ, తిరుగుబాట్లు జరుపుతూ, సరైన దృక్పథమూ, స్థిరమైన నాయకత్వం లేని కారణంగా దెబ్బతినిపోతున్న రైతాంగాన్ని సమీకరించి వుండేవారు. రైతాంగాన్నీ, చేతి వృత్తుల వారినీ పునాదిగా చేసుకొని ఫ్యూడల్ రాచరికానికి వ్యతిరేకంగా 19వ శతాబ్దంలో యూరపు ఖండంలో జరిగినట్లు ఇచ్చట కూడా ప్రజాస్వామిక విప్లవం జరిపించే వారు.

## 2) భారతదేశం బ్రిటీష్ వలసగా మారిన తరువాత దేశం యొక్క సామాజిక, ఆర్థిక జీవనంలో వచ్చిన ప్రధాన మార్పు లేమిటి ?

1. అంతకు పూర్వం ఎందరు రాజులు మారినా చెక్కుచెదరని స్వయం సంపూర్ణ ఆర్థిక విధానం బ్రిటిష్ వాళ్లు తమతోపాటు తెచ్చిన కమోడిటీ (వర్తకపు సరుకు) ధాటికి తట్టుకోలేక సమూలంగా నాశనమైంది. భారత ప్రజల జీవితాన్ని విడదీయరాని విధంగా మార్కెట్టుతో బంధించివేసింది.

2. చిన్న చిన్న మార్పులు కొన్ని జరిగినా వ్యవసాయంలో భూస్వామ్య విధానం ఫ్యూడల్ దోపిడీ యథాతథంగా కొనసాగుతూనే వుంది. ఆర్థిక జీవితంలో ఫ్యూడలిజందే బలమైన స్థానం. ఈ భూస్వామ్య వర్గమే సామ్రాజ్యవాదుల ప్రభుత్వం కొనసాగటానికి నమ్మకమైన బంటుగా తోడ్పడుతున్నది.

3. రైతుల నుండి శిస్తు వసూళ్ళకుగాను బ్రిటీష్ సామ్రాజ్యవాదులు కొత్తరకమైన జమీందార్లను సృష్టించారు. నిర్దిష్ట ప్రాంతములో శిస్తు వసూలు చేసే అధికారం ఆ జమీందార్లకు యివ్వబడింది. జమీందార్లు నిర్దిష్టమైన మొత్తాన్ని ప్రభుత్వానికి పేష్కస్ రూపంలో కడతారు. కాని రైతుల నుండి వారెంత వసూలు చేస్తున్నారనే దానితో ప్రభుత్వానికి నిమిత్తం లేదు. ఆ విధంగా రైతాంగాన్ని విచ్చలవిడిగా దోచుకునే మరో కొత్తరకం భూస్వామ్య వర్గం తయారయింది.

4. దేశమంతటా ప్రభుత్వానికి రైతాంగానికి మధ్య ఒకే రకమైన సంబంధాలు లేవు. ఉదా॥ మదరాసు రాష్ట్రంలో రైత్వారీ విధానం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వానికి రైతుకీ మధ్య మరో దళారీ లేదు. ప్రభుత్వమే పన్నులు వసూలు చేసేది. ఇలాంటి రూపబేధాలు ఎన్ని వున్నప్పటికీ రైతుకు భూమి అమ్మటానికి, కొనటానికి హక్కు లభించింది. ఈ విధంగా మన దేశంలోని వ్యవసాయోత్పత్తి సామ్రాజ్యవాద దేశాల పారిశ్రామికోత్పత్తి లాభదాయకంగా కొనసాగటానికి వీలుగా మలచడంలో రైతాంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఏర్పడినాయి.

5. మనదేశంలోని వ్యవసాయోత్పత్తి బ్రిటీష్ యంత్రాలకు ముడిసరుకులను సప్లయి చేయడానికే పరిమితం చేయబడింది. రైతులు ఉత్పత్తి చేసిన ముడి సరుకుల్ని చౌకగా దోచుకోవడం ద్వారానూ, తమ దేశం నుండి తెచ్చిన పారిశ్రామిక వస్తు



ఒకూరినుండి మరొక వూరికి ప్రయాణం కట్టిన వారిపై రహదారి పన్ను రుద్దారు. ప్రతి బండికి రహదారి సుంకం విధించారు.

ఈ సంక్షోభాల వలన విద్యాధికుల వృత్తులు కూడా పోయాయి. లక్షలాది ప్రజలు కరువువాతబడి దుర్మరణం పాలయ్యారు.

3. సైన్యంలో తిరుగుబాటు ధోరణులు : బ్రిటీషువారి జాత్యహంకార అణచివేత వలన సైన్యంలో దేశీయ సైన్యానికి, బ్రిటీష్ తెల్ల సైన్యానికి మధ్య అన్ని విషయాల్లో అమలుపరచబడుతున్న విచక్షణ. అసమానత; తమ స్వంత భూములు కోల్పోయి తప్పని పరిస్థితుల్లో సైన్యంలో చేరిన రైతులైన ఈ దేశీయ సైన్యానికి ఇంగ్లీషు వారిపట్ల తీవ్రమైన అసంతృప్తి రగులుతూనేవుంది. దీనికితోడు కులం, మతం, సూచించే నామాలు, బొట్లు, గడ్డాలు, తలపాగాలు లాంటివి దేశీయ సైనికులు ధరించకూడదనే నియమంకూడా రావడం జరిగింది. 1824లో బారక్‌పూర్‌లో సముద్రమార్గంలో బర్మా వెళ్ళటానికి నిరాకరించినందుకు దేశీయ సైనికులను నిరాధులు గావించి, కాల్చి చంపారు. 1844లో జీతభత్యాల కోసం ఏడు సైనిక పటాలాలు తిరుగుబాటు చేశారు. 1857 నాటికి 2 లక్షలకు పైగాగల దేశీయ సైన్యం నలభై వేల ఇంగ్లీషు సేనల అదుపాజ్ఞలలో వుండేది. దేశీయ సైనికుల అసంతృప్తికి పరాకాష్టగా తూటాలకు ఆవు, పంది క్రొవ్వులతో పైపూత పూయడం వలన సైన్యంలోని హిందూ, ముస్లింలలో మతాభిమానం రెచ్చగొట్టబడి తిరుగుబాటుకు నాంది పలికింది.

4. ఫ్యూడల్ రాజులపై పెరిగిన వత్తిడి : 'సైన్య సహకార విధానం' క్రింద 1853 జులై నాటికి సుమారు ఏడు లక్షల చ. మీ. విస్తీర్ణము: 5 కోట్లకు పైగా జనాభా కల్గిన స్వదేశీ సంస్థానాలు బ్రిటీష్ వారికి మిత్రుల హోదాను కోల్పోయి రకరకాల షరతుల క్రిందనూ, వివిధ రూపాల సైనిక, రక్షణ విధానాల క్రిందను బ్రిటీష్ ప్రభుత్వం యొక్క ఆశ్రితులుగా మారిపోయాయి. అలాగే 'దత్తత' స్వీకారం రద్దువలన 1848-1954 మధ్యకాలంలో డజనుకుపైగా స్వతంత్ర్య సంస్థానాధీశుల రాజ్యాలు బ్రిటీష్ సామ్రాజ్యంలోకి బలాత్కారంగా కలిపేసుకోవడం జరిగింది. ఈ విధంగా సంస్థానాధీశులు కూడా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడక తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఆంధ్రదేశంలో రంప పితూరి (1879-80), మోప్లా రైతుల పోరాటం (1873-80) వంటి రైతాంగ తిరుగుబాట్లు జరిగాయి. ఈ పోరాటాలు బ్రిటీషు సామ్రాజ్యవాదుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, స్థానిక వడ్డీ వ్యాపారస్తులకు, క్రూరులైన భూస్వాములు, జమీందార్లకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడినాయి.

## 4) 1857 లో భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరగటానికి దారితీసిన పరిస్థితులను వివరింపుము ?

**1. వ్యవసాయంలో సంక్షోభం :** 1793లో బెంగాల్ మరికొన్ని ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టబడిన 'శాశ్వత జమీందారీ శాసనం' వలననూ, 1813లో మద్రాసు, బొంబాయి తదితర ప్రాంతాలలో ప్రవేశపెట్టబడిన 'రైత్వారీ విధానం' వలననూ - అప్పటివరకు గ్రామవుమ్మడి సొత్తుగా పరిగణింపబడినటువంటి సాగుభూమి క్రమక్రమంగా పన్నులు వసూలుచేసే జమీందార్లకు, వడ్డీ వ్యాపారస్తుల చేతుల్లోకి పోయింది. ఆ భూమిపైనే ఆధారపడిన కోట్లాది రైతాంగం జీవనోపాధి కోల్పోయి గ్రామీణ అదనపు జనాభాగా మారిపోయి వ్యవసాయ సంక్షోభానికి దారితీసింది.

**2. చేతి పరిశ్రమలు దెబ్బతినిపోవడం :** వ్యవసాయంపై ఆధారపడి బ్రతికే గ్రామీణ చేతివృత్తులు వ్యవసాయ సంక్షోభం వలన అనేక ఒడిదుడుకులకు గురికాగా - బ్రిటీష్‌వారి సరుకు ధాటికి అవి కుప్పకూలిపోయాయి. 1818 నుండి 1836 వరకు ఇండియాకు బ్రిటన్ ఎగుమతి చేసిన నూలు సరుకులు 1:5,200 నిష్పత్తిలో పెరిగిపోయాయి. అలాగే 1824లో ఇండియాకు బ్రిటన్ నూలు వస్త్రాల ఎగుమతి 10 లక్షల గజాలుండగా; 1837 నాటికి అది 6 కోట్ల 40 లక్షల గజాలకు మించింది. దీనివలన భారత చేతివృత్తులలో అతి ప్రధానమైన చేనేత పరిశ్రమ దారుణంగా దెబ్బతిని అప్పటికే భూములు కోల్పోయి, వ్యవసాయ కూలీలుగా మారిన రైతాంగ జనాభాలో కలిసిపోయి మరింత సంక్షోభానికి దారితీసింది.

కనీస జీవనావసరాలకు నోచుకోని జనం లక్షోపలక్షలయ్యారు. జీవనం కోసం



వులను హెచ్చు ధరలకు అమ్మడం ద్వారానూ మన దేశ ప్రజల రక్తాన్ని సామ్రాజ్యవాదులు తనివితీరా దోచుకున్నారు. అటు భూస్వాముల దోపిడీ, ఇటు వ్యాపారంద్వారా సామ్రాజ్యవాదుల దోపిడి తీవ్రతరంకాగా రైతాంగం యొక్క ఆర్థిక స్థితి క్షీణించి వ్యవసాయంలో సంక్షోభం తీవ్రమైంది. చాలామంది రైతులు దివాళా తీయడం, భూములు కోల్పోయిన వ్యవసాయ కూలీల సంఖ్య గ్రామీణ జనాభాలో పెరగడం జరిగింది.

6 దేశంలోని జనసామాన్యం అంతా పారిశ్రామిక వస్తువులకు అలవాటు పడినారు. వలస దేశాలను తమ సరుకులకు మార్కెట్టుగా ఉపయోగించటమే తమ లక్ష్యం గనుక ఏ సామ్రాజ్యవాద దేశమూ బుద్ధిపూర్వకంగా అలాంటి చోట్ల పరిశ్రమలు నెలకొల్పడానికి పూనుకోదు. మనదేశంలో పరిశ్రమలు తలెత్తలేదు సరికదా సామ్రాజ్యవాద దేశాల నుండి దిగుమతి అయ్యే పారిశ్రామిక వస్తువుల పోటీకి తట్టుకోలేక వున్న చేతి పరిశ్రమలు కూడా దివాళా తీసి నాశనమయ్యాయి. తమ సరుకులను తమ ఇష్టం వచ్చిన ధరలకు మనపై రుద్ది దోచుకోసాగారు. రైతు వుత్పత్తి చేసే వ్యవసాయ సరుకులకూ ఆతడు నిత్యము కొనుక్కునే పారిశ్రామిక సరుకులకు మధ్యగల తారతమ్యం చాలా హెచ్చుగా వుండి, అది వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారి బ్రతుకులను మరింత దుర్భరం చేసింది.

7. బ్రిటీష్ పరిశ్రమల పోటీకి తట్టుకోలేక దివాళా తీసిన చేతి పరిశ్రమల వారంతా గత్యంతరం లేక వ్యవసాయంలో అదనపు జనాభాగా తయారయ్యారు. అప్పటికే భూములు కోల్పోయి వ్యవసాయ కూలీలుగా తయారయిన వారికి ఈ జనాభా కూడా తోడై వ్యవసాయంలో అనవసరమైన వత్తిడి ఏర్పడటానికి తద్వారా కూలి రేటు మరింత పడిపోవటానికి ఇది దారి తీసి వ్యవసాయ సంక్షోభం మరింత తీవ్రతరమయింది.

8. 20 వ శతాబ్దం ఆరంభంనుండి అంటే పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా పరిణతి చెందినప్పటి నుండి వలస దేశాలను దోచుకొనే విధానంలో కొద్ది మార్పులు వచ్చాయి. ముడిసరుకులను తయారుచేయటానికి మాత్రమే పరిమితం చేయబడిన వలస దేశాలలో శ్రమ శక్తి అతి చవకగా లభిస్తున్న కారణంగా అక్కడే సాధారణ పరిశ్రమలు నెలకొల్పడానికి బ్రిటీష్ సామ్రాజ్యవాదులు పూనుకున్నారు.

అంటే పూర్వంలా సరుకుల్ని ఎగుమతి చేసే బదులు వారు ఇప్పుడు పెట్టుబడినే ఎగుమతి చేయడం మొదలుపెట్టారు. తద్వారా చవకగా లభ్యమయ్యే శ్రమ శక్తితో చాలా తక్కువ ఖర్చుతో సరుకుల్ని తయారుచేసి, మార్కెట్టుపై గుత్తాధిపత్యం వారిదే కొబట్టి యథాప్రకారం గరిష్ట రేట్లకు ఆ సరుకులను అమ్ముకున్నారు. ఈ రకంగా మన దేశంలాంటి వలస దేశాల్లో కొన్ని పరిశ్రమలు పెంపొందినా వాటి మనుగడకు అవసరమైన కీలక పరిశ్రమలన్నీ సామ్రాజ్యవాద దేశాల్లోనే వున్నందు వలన, అది సామ్రాజ్యవాదులకే తోడ్పడేదిగా వుండింది తప్ప స్వతంత్రంగా అభివృద్ధి కావటానికి అవకాశాలు శూన్యం. వలస దేశంగా వుండగానే విప్లవకరమైన ఆధునిక కార్మిక వర్గంకూడా పుట్టడం విశేషం.

9. బ్రిటీషువారి దోపిడీ హెచ్చేకొలది ఆ పనిలో వారికి సేవ చేయటానికి అదివరకే వున్న భూస్వామ్య వర్గంతో పాటు కాంప్రడార్ వర్గం (వ్యాపారంలో దళారీలుగా ఉపయోగపడే వర్గం), వడ్డీ వ్యాపారుల బృందం తయారయ్యాయి. రైతాంగాన్ని దోచుకోవడంలో బ్రిటీష్ వారి సేవకు అంకితమైన కాంప్రడార్ వర్గంలో కొందరు క్రమంగా దేశంలో పరిశ్రమలు పెంపొందే కొలదీ సామ్రాజ్యవాదుల దయాదాక్షిణ్యంతో ఇకముందు కూడా వారికి నమ్మినబంటుగా కొనసాగటానికి సిద్ధమై, పారిశ్రామికాధిపతులయ్యారు. ఈనాడు మనదేశంలో వున్న బడా బూర్జువాజీ అంతా అలాంటి బాపతే.

## 3) 1857 వరకు దేశంలో కొనసాగిన ముఖ్యమైన రైతాంగ తిరుగుబాట్లు ఏవి ? వాటి ప్రాధాన్యత యేమిటి ?

బ్రిటిషు పాలనను దాని ప్రారంభ కాలం నుంచీ భారత ప్రజలు వీరోచితంగా ప్రతిఘటించారు. 1857 వరకు దేశంలో ఏదో ఒక ప్రాంతంలో సాయుధ రైతాంగ తిరుగుబాట్లు జరుగుతూనే వచ్చాయి. నిర్దిష్టమైన లక్ష్యం లేని కారణంగానూ, సమర్థవంతమైన అంటే సమాజ పరిణామక్రమాన్ని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పోరాటాన్ని తుదివరకు నడుపగలిగిన నాయకత్వం లోపించిన కారణంగానూ అవన్నీ కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై దెబ్బతిన్నాయి. బ్రిటిషు పాలనా కాలమంతటా పూసల్లో దారంలా సాగిన ఆ పోరాటా



లకు దేశవ్యాపితమైన స్వరూపమూ, స్వభావమూ ఏర్పడలేదు. అయినా అవన్నీ వాస్తవానికి ప్రజాస్వామిక విప్లవం ఆవశ్యకతనూ, అనివార్యతను చాటిచెప్పే సంఘటనలే. ఈ కాలంలో ముఖ్యమైన రైతాంగ తిరుగుబాట్లు యివి.

1. సన్యాసి తిరుగుబాటు (1760-1800), 2. 1820లో బీహార్‌లోని చోటా నాగపూర్‌కు చెందిన హో గిరిజన రైతాంగం, అదే ప్రాంతంలోని ఒరాన్, కోల్ తెగలకు చెందిన ఆదివాసుల తిరుగుబాటు; మాన్‌భూమి ప్రాంతానికి చెందిన భంజ్ తెగ, ఒరిస్సాకు చెందిన ఖోండ్ తెగ, అస్సాంకు చెందిన ఖాసీలు, ముండా తెగ ఆదివాసుల తిరుగుబాటు, 3. 1855 నుంచి '57 మధ్యలో జరిగిన సంతాల్ గిరిజన రైతాంగ తిరుగుబాటు, 4. బెంగాల్లో జరిగిన వహాబీ ఉద్యమం, 5. 1826 - 1829లో మహారాష్ట్ర ప్రాంతంలో తమ జీవనాధారమైన సైనిక వృత్తులను పోగొట్టుకున్న రామోషిల, 1844లో కొల్హాపూర్ ప్రాంతంలో గడ్కారీల తిరుగుబాటు, రైత్వారీ పద్ధతి అమలుకావటం తోటి దత్తమండలాలకు చెందిన పాలెగాళ్ళు, నొసుల నరసింహారెడ్డి లాంటివాళ్ళు, ఒరిస్సాలోని పాయక్‌లు తిరుగుబాటు జరిపారు.

రైతులు, చేతివృత్తులవారు నాయకత్వం వహించిన ఈ రైతాంగ ఉద్యమాలు పోగొట్టుకున్న పాతవ్యవస్థ కోసమే ఉద్దేశించబడ్డాయి. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థతో, చిన్నతరహా ఉత్పత్తి విధానంతో ముడిపడిన రైతాంగం నూతన సమాజ నిర్మాణాన్ని ఊహించలేకపోయింది. కొన్ని ప్రాంతాలలో జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించిన ఫ్యూడల్ వర్గాలు సహజంగానే ఈ కర్తవ్యాలను నెరవేర్చలేకపోయాయి.

మన దేశంలో ప్రజాస్వామిక విప్లవం సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విప్లవంగానే రూపొంది కొనసాగింది. కొండకోనల్లోని వాగులన్నీ కలిసి మహాప్రవాహమైనట్లు విడివిడిగా ఇలా జరుగుతున్న పోరాటాలన్నీ 1857 ప్రథమ స్వాతంత్ర పోరాటంలో సంలీనమయ్యాయి. 1857 ప్రథమ స్వాతంత్ర పోరాటమే భారత ప్రజాస్వామిక విప్లవానికి నాందిగా పేర్కొనవచ్చును.

అశేష రైతాంగం, చేతివృత్తులవారి ఆర్థిక స్థితి నానాటికి దుర్భరం కావడం మూలంగా 1857 విప్లవం తర్వాత కూడ దేశంలో యాదృచ్ఛికంగానే అనేకచోట్ల- బెంగాల్‌లో నీలిమందు ఉద్యమం, మహారాష్ట్రలో దక్కన్ తిరుగుబాట్లు (1875),

ఏర్పడాలన్న కొమింటర్న్ ఆదేశానికి తల ఒగ్గింది. కాని, ఈ కార్యక్రమంలో ఈ ఆదేశాన్ని గ్రుడ్డిగా అమలుపరచి దుష్పరిణామాలకు దారితీసింది. ప్రధాన కార్మిక సంఘమైన ఎ. ఐ. టి. యు. సి. నించి తప్పనిసరిగా చీలిపోయి రెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడింది. ఈ ఒంటెత్తు పోకడ 1932 వరకు కొనసాగింది.

1932 జూన్‌లో చైనా, గ్రేట్ బ్రిటన్, జర్మనీ కమ్యూనిస్టు పార్టీలు భారత కమ్యూనిస్టులకు బహిరంగ లేఖ రాసేవరకు ఇదే ధోరణి కొనసాగింది. .1) కమ్యూనిస్టుపార్టీ వాన్‌గార్డ్‌గా ముందంజ వేయాలనీ; 2) జాతీయ సంస్కరణవాదులతో పోరాడుతూ కాంగ్రెసులో రెండు వర్గాలకి మధ్య భేదం చూడాలనీ; 3) కాంగ్రెసు నాయకత్వాన జరిగే అన్ని ప్రజా వుద్యమాల్లో చేతులు కలపాలనీ; 4) మళ్ళీ ప్రజలను దెబ్బతీసే కాంగ్రెసు ధోరణిని గుర్తించాలని; 5) రహస్య కమ్యూనిస్టు పార్టీని ఏర్పరచాలని - ఆ వుత్తరం సారాంశం. తర్వాత 1933 చైనా కమ్యూనిస్టు పార్టీ నుంచి కూడా 'ఐక్యసంఘటన'పై ఒక బహిరంగ లేఖ వెలువడింది. 1934 నాటికి సమ్మె పోరాటాలు ఉధృతం అవడంతో సి. పి. ఐ. రహస్య జీవనం తప్పనిసరి అయింది.

1935 - 38 వరకు పార్టీ రహస్యంగానే పనిచేసింది. ఇది ఇలా ఉండగా యూరపులో ఫాసిజం తల ఎత్తడంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన పిలుపు ఇవ్వాల్సిరావడంతో ఆర్. పి. దత్తు, బెంజమన్ బ్రాడ్లీలు, 'దత్తు-బ్రాడ్లీ' థీసిస్ ఒకటి రూపొందించారు. కార్మిక, కర్షక పార్టీని తిరస్కరించడం, కాంగ్రెసును వ్యతిరేకించడం వలన ఏర్పడిన ఏకాకితనాన్ని "సవరించడం కోసం" కాంగ్రెస్ సోషలిస్ట్‌పార్టీ (జయప్రకాశ్‌నారాయణ నాయకత్వంలోని) లో చేరవలసిందిగా ఈ పత్రం కోరింది. కాంగ్రెసు నిర్మాణం కార్యక్రమంలో కొంత మార్పు తెస్తే అదే సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజా సంఘటన ఏర్పాటుకు వేదికగా పనికొస్తుందని ఈ థీసిస్ వాదన. కాని 1939లో ఈ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టులను జయప్రకాశ్‌నారాయణ బహిష్కరించాడు.

1939 - 1941 వరకు జరిగిన రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 1939లో నాజీ - సోవియట్ నిరాక్రమణ ఒప్పందం తర్వాత జర్మన్ పోలెండుపై దాడి చేయగానే అది సామ్రాజ్యవాద యుద్ధమని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. వెంటనే



పటిమను చంపివేయాలనే ప్రయత్నంలో భాగంగానే అహింసా సిద్ధాంతానికి పోరాటాన్ని పరిమితం చేశారు. దేశంలో విప్లవ పరిస్థితి ఏర్పడినప్పుడల్లా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించడం, చివరి నిమిషంలో పోరాటాన్ని విచ్ఛిన్నం చేసి సామ్రాజ్యవాదులతో రాజీపడడం- ఇదే కాంగ్రెస్ సంస్థ యొక్క చరిత్రంతా ఈ విధంగా కాంప్రడార్ బూర్జువా నాయకత్వం క్రింద భారత ప్రజాస్వామిక విప్లవానికి తీరని ద్రోహం జరిగింది.

## 10) భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో టెర్రరిస్టు ఉద్యమకారుల పాత్ర ఏమిటి ?

స్వాతంత్రోద్యమంపై బ్రిటీషు ప్రభుత్వం దారుణ నిర్బంధకాండను ప్రయోగిస్తున్న సమయంలో శాంతియుత పోరాట పద్ధతులకు ఉద్యమాన్ని కుదించాలనే కాంగ్రెసు నాయకుల దళారీ తొత్తు రాజకీయాలపట్ల విద్యార్థి యువజనుల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. శాంతియుత పద్ధతులద్వారాగాక, తీవ్రమైన ప్రతిఘటన ద్వారా అంటే బలప్రయోగం ద్వారా బ్రిటీషు పాలనను కూలద్రోయాలని వారు భావించడం ప్రారంభించారు. పరమకిరాతకులైన బ్రిటిషు అధికారులను వ్యక్తిగతంగా హతమార్చే కార్యక్రమం విస్తృతంగా ఉధృతంగా కొనసాగిస్తే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేయవచ్చనీ, ప్రజల్ని ఉత్తేజపరచవచ్చుననీ తద్వారా సాయుధ తిరుగుబాటుకు తగిన వాతావరణాన్ని సృష్టించగలుగుతామనీ వారు విశ్వసించారు. తత్ఫలితంగా బ్రిటీషు పాలనను కూలద్రోయటానికి అనేకమంది యువకులు టెర్రరిస్టు కార్యకలాపాలకు పూనుకున్నారు. బ్రిటీషు సామ్రాజ్యవాదుల గుండెల్లో భేరీ మోగించిన ఈ వీర కిశోరాలే టెర్రరిస్టు ఉద్యమకారులు.

టెర్రరిస్టు విప్లవకారులు బాంబులు, పిస్తోళ్లు చేపట్టి క్రూరులైన బ్రిటీషు అధికారులను హతమార్చటానికి పూనుకున్నారు. ధనికుల ఇళ్ళపై దాడులు జరిపి వారి ఆస్తులను స్వాధీనపరచుకుని, ఆ ధనంతో ఆయుధాలను సమకూర్చుకోవాలనీ ప్రయత్నించారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు సంబంధించిన సన్నాహాలు, నిర్మాణం, సభ్యుల సమీకరణ, శిక్షణ అన్నీ రహస్యంగానే కొనసాగాయి. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం తగ్గుముఖం పట్టిన తర్వాత టెర్రరిస్టు కార్యకలాపాలు ఉధృతంగా కొనసాగాయి. టెర్రరిస్టు కార్యకలాపాలకు ముఖ్యంగా బెంగాల్, మహారాష్ట్ర,

పంజాబ్‌లు కేంద్రాలయ్యాయి. టెర్రరిస్టు కార్యకలాపాల ఉధృతితో బెంబేలెత్తిన బ్రిటీషు ప్రభుత్వం క్రూర నిర్బంధకాండను అమలుపరచింది. టెర్రరిస్టు ఉద్యమకారులపై ప్రభుత్వం ఎన్నో కుట్రకేసులను బనాయించింది. అనేక మందిని నిర్దాక్షిణ్యంగా ఉరితీసింది.

మొదటి ప్రపంచ యుద్ధకాలంలో కూడా టెర్రరిస్టు ఉద్యమకారులు ప్రధానంగా విదేశాలను కేంద్రాలుగా చేసుకుని తమ కార్యకలాపాలను విస్తృతంగా కొనసాగించారు. గదర్ పార్టీ వీరోచిత తిరుగుబాటు ప్రయత్నాలు ఈ కాలంలోనే కొనసాగాయి. అక్టోబరు సోషలిస్టు విప్లవానంతరం టెర్రరిస్టులు, హైందవ మత పునరుద్ధరణను ఆశ్రయించి టెర్రరిస్టు సంఘాలను ఏర్పరచే తమ పాతధోరణిని విడనాడి, సోషలిస్టు భావాలవైపు ఆకర్షితులయ్యారనేది గమనించాల్సిన విషయం. "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాన్ని మారుమోగించి భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భగత్‌సింగ్ తదితర విప్లవకారులు ఈ కోవకు చెందినవారే. టెర్రరిస్టు ఉద్యమకారుల తిరుగుబాటు ప్రయత్నాలు విఫలం కాగా మరికొంతమంది 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినపుడు అందులో చేరి కృషిచేశారు.

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో టెర్రరిస్టు ఉద్యమకారులు ఒక ఉత్తేజకరమైన అధ్యాయాన్ని చేర్చారు. భారతదేశ విముక్తికోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిపెట్టిన టెర్రరిస్టుల నిస్వార్థ త్యాగధనం, కఠిన శిక్షలను చిరునవ్వుతో ఆహ్వానించిన ధీరోదాత్తత, దేశభక్తి, దేశ స్వాతంత్ర్యం కోసం పడిన తాపత్రయం, ఇవన్నీ మనదేశ స్వాతంత్రోద్యమ స్మృతిపథంలో వారిని చిరస్థాయిగా నిలిపాయి. అయితే సమాజాభివృద్ధికి సంబంధించిన సామాజిక నియమాల పట్ల శాస్త్రీయ అవగాహన లోపించినందువల్లనూ, చరిత్ర నిర్మాతలు ప్రజలే అనే చారిత్రక సత్యాన్ని వారు ఆకళింపు చేసుకోనందువల్లనూ, కొందరి వీరుల అద్భుతసాహస కృత్యాలే చరిత్ర గమనాన్ని శాసిస్తాయని వారు భావించారు. వారి కార్యకలాపాలు నేలవిడిచి సాముచేసిన చందంగానే తయారయ్యాయి – ఫలితంగా వారు ప్రజల్లో పునాదిని ఏర్పర్చుకోలేకపోయారు. అయితే వారి త్యాగం వృధాపోలేదు. వలస బానిసత్వపు శృంఖలాలను ఛేదించటం కోసం టెర్రరిస్టు ఉద్యమకారులు ప్రదర్శిం



గులాంహుస్సేన్, ఇదే సమయంలో వున్న యం. యన్. రాయ్ లాంటివారు కమ్యూనిస్టు భావాలతో ప్రభావితులై పనిచేస్తున్నారు. యం. యన్. రాయ్‌కి కొమింటర్న్‌తో సంబంధాలొచ్చాయి. కొమింటర్న్ రెండో కాంగ్రెసులో గాంధీపట్ల యం. యన్. రాయ్ వైఖరిని: జాతీయ విముక్తి పోరాటం పట్ల అతని వ్యతిరేక వైఖరిని లెనిన్ విమర్శించారు. 1920లో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఒకటి ఏర్పడింది.

1922లో వాన్‌గార్డ్ అనే పత్రిక నడిచింది. భారతదేశంలోని వివిధ కమ్యూనిస్టు గ్రూపులను, తమ కార్యాచరణను సమైక్యపరచుకొనే అవకాశం కల్పించింది. 1923-25 మధ్య కార్మికవర్గ పార్టీని ఏర్పరచే క్రమం సాగింది. ఈ సమయంలోనే విప్లవకారులపై పెషావరు, కాన్పూరు కుట్రకేసులు బనాయించారు. బ్రిటీష్ కమ్యూనిస్టు పార్టీ ఆదేశం మేరకు "సంఘటనా సంస్థగా" కర్షకుల, కార్మికుల పార్టీ ఏర్పడింది. 1925లో కాన్పూరులో జరిగిన సమావేశంలో ఈ 'భారత కమ్యూనిస్టుపార్టీ' ఏర్పడింది. కాని, ఆ రోజున జరిగిన సమావేశంలో పార్టీకి యం. యన్. రాయ్ 'పీపుల్స్‌పార్టీ' అని, డాంగే 'సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్' అని: మరికొందరు 'వర్కర్స్ & పెజెంట్స్ పార్టీ' అని ప్రతిపాదించారు. అందరూ కూడా లీగల్‌గా వుండే పార్టీగా పని చేయాలనే కోరారు. చివరకు 'వర్కర్స్ & పెజెంట్స్ పార్టీ' అనే పేరే ఖాయపరిచారు. ఈ పేరే 'కమ్యూనిస్టు పార్టీ' పేరుకి ప్రత్యామ్నాయంగా చాలాకాలం వరకు కొనసాగింది.

1927లో ప్రణాళికను మార్చి పార్టీని కొమింటర్న్‌కి అనుబంధంగా వుండే ప్రతిపాదన ఏదీలేదనీ, సభ్యులందరూ కాంగ్రెసు సభ్యులుగా చేరి బలమైన వామపక్షాన్ని ఏర్పరచమని, కార్మిక, కర్షక పార్టీలను ఏర్పరచమని పిలుపునిచ్చింది. తర్వాత సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా సమ్మెలు నిర్వహించింది. గిర్నికాంగార్ యూనియన్ ఆధ్వర్యంలో బొంబాయి బట్టల మిల్లుల కార్మికుల సమ్మెను నిర్వహించింది. ఎన్నో చోట్ల కార్మిక, కర్షక పార్టీలను ఏర్పరచింది.

1929లో బ్రిటీషు సామ్రాజ్యవాదులు మీరట్ కుట్ర కేసును ప్రారంభించారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అజ్ఞాతవాసంలో వున్న వారితో సహా అరెస్టయింది. యాంత్రికంగా ఫ్రంట్ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైన, బ్రిటీష్ కమ్యూనిస్టుపార్టీ సూచించిన పంథానుంచీ, ఏకైక అఖిల భారత పార్టీగా

అమెరికా దేశాల్లో విప్లవ జ్వాలలు అలుముకున్నాయి. ఆసియా దేశాల్లో విప్లవోధృతి అత్యున్నత స్థాయినందుకుంది 80 కోట్ల జనాభాగల చైనాలో కార్మికవర్గ ఆధిపత్యం క్రింద నూతన ప్రజాతంత్ర సమాజం ఏర్పడింది. ఇండో చైనా, ఇండోనేషియా, బర్మా, మలయా మొదలైన దేశాలన్నింటిలో రైతాంగం, కార్మికవర్గ నాయకత్వం క్రింద ప్రజాసైన్యాల నేర్పరచుకొని సాయుధ పోరాటాల కుపక్రమించింది. ప్రజాస్వామిక విప్లవాలు తీవ్రదశనందుకున్నాయి.

రవి అస్తమించని సామ్రాజ్యం స్థాపించుకున్న బ్రిటీషు సామ్రాజ్యవాద పునాదులు కదిలిపోయాయి. మనదేశంలోకూడా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు విజృంభిస్తున్న సమయం. అనేక పట్టణాలలో కార్మిక పోరాటాలు తీవ్రస్థాయికి చేరాయి. రైతాంగంలో అసంతృప్తి, ఫ్యూడలిజంపట్ల వ్యతిరేకతా ఇదివరకెన్నడూ లేనంత స్థాయికి పెరిగింది. అలాంటి స్థితిలో బొంబాయిలో జరిగిన నావికా తిరుగుబాటుని, దానికి అండగా నిలబడిన కార్మికవర్గపు శక్తిని చూచి బ్రిటీషు సామ్రాజ్యవాదులు హడలిపోయారు. తమ ఆధిపత్యానికి అంతిమ ఘడియలు సమీపించాయనే నిర్ణయానికి వచ్చారు. అలానే అప్పటివరకు సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక శక్తులకు ఆధిపత్యం వహిస్తున్న కాంగ్రెస్ నాయకత్వం కూడా కంపించిపోయింది. ఆ స్థితిలో తిరుగుబాటే కనుక సంభవిస్తే ఇంతకు పూర్వంలా అది తమ అదుపాజ్ఞలలో వుండదని, చైనా పంథాలో అది నూతన సమాజ నిర్మాణం వైపు పురోగమించగలదనీ వారు భయపడ్డారు. అంతవరకు తాము ప్రధాన నాయకులుగా వున్న సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక విప్లవానికి శాశ్వతంగా ద్రోహం తలపెట్టి సామ్రాజ్యవాదులతో రాజీకి సిద్ధపడ్డారు. సామ్రాజ్యవాదులు కూడా ఆతృత చెందుతున్నది అందుకే. కనుక, వారిరువురి మధ్య రాజీ కుదిరింది. ఆ విధంగా భారత ప్రజాస్వామిక విప్లవానికి భారత బడా బూర్జువావర్గం అంతిమంగా తలపెట్టిన ఆ విద్రోహ ఫలితమే 1947 ఆగస్టు 15న సంక్రమించిన బూటకపు స్వాతంత్ర్యం.

## 13) కమ్యూనిస్టు పార్టీ అవతరణ, పెంపుదల, విఫలత ఏమిటి ?

రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావము వల్ల భారతదేశంలో 1917 నుండి 1922 వరకు అనేక విప్లవ గ్రూపులు పనిచేశాయి. బొంబాయిలో డాంగే, మద్రాసులో సింగరవేలి చెట్టియార్, కలకత్తాలో ముజఫర్ అహమ్మద్, లాహోర్‌లో



చిన త్యాగదీక్ష - పరాయిపాలనను ఎదిరించి నిలవటంలో భారత ప్రజలకు, ప్రధానంగా యువకులకు ఉత్తేజంగా, ప్రేరణగా నిలిచింది.

## 11) బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలోని వివిధ దశలను వివరింపుము ?

1. మొదటి వెల్లువ 1905 – 1910
2. రెండవ వెల్లువ 1919 – 1922
3. మూడవ వెల్లువ 1930 – 1934
4. క్విట్ ఇండియా వుద్యమం 1942
5. యుద్ధానంతర విప్లవ వెల్లువ

### మొదటి వెల్లువ 1905 - 1910 :

ఈ పిరియడ్‌ను పరిశీలించే ముందు 1885 – 1905 మధ్యకాలంలో పరిస్థితులు చూద్దాం. అప్పట్లో కాంగ్రెసుకు స్వపరిపాలన డిమాండ్ లేదు. కేవలం బ్రిటీషు పాలనా సంస్థలో భారత ప్రాతినిధ్యాన్ని ఎక్కువ చేయాలని మాత్రమే కోరారు. ప్రతినిధి సంస్థలు ఏర్పరచాలన్నదే నాటి పెద్ద కోరిక. బ్రిటీష్ ప్రభుత్వం ఔదార్యం మీద విశ్వాసంతో వుంది. ఆ ప్రాథమిక దశలో కాంగ్రెసు మధ్యతరగతి, బూర్జువా వర్గంలోని ఉన్నత శ్రేణులకు పరిమితమై వుంది. కాబట్టి ఆనాడు కాంగ్రెసు కోర్కెలు, ఆశలు ఆ వర్గం ప్రయోజనాలకే పరిమితమై వున్నాయి. వారి ప్రతినిధులు దాదాబాయి నౌరోజీ, సర్ షరజ్ షా, మెహతా గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ అప్పటికి బూర్జువావర్గమే అభివృద్ధికరమైన శక్తిగా పరిగణించబడింది. పాశ్చత్య నాగరికతను ఇక్కడ ప్రవేశపెట్టాలని చూశారు. అస్పృశ్యత, బాల్యవివాహాలు, సతీసహగమన నిషేధం, కుల మత భేదాలు తొలగిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారి అభిప్రాయం. వీరు రాజకీయాలలో మితవాదులైన, రాజభక్తి పరాయణులుగా వున్నా సంఘ సంస్కరణలో అతివాదులు. మరో ప్రక్క బాలగంగాధర తిలక్, బిపిన్‌చంద్ర పాల్, లాలా లజపతిరాయ్, అరవిందఘోష్‌లు రాజకీయాలలో అతివాదులుగా, సంఘ సంస్కరణలో మితవాదులుగా, మత దురహంకారులుగా వుండేవారే. వీళ్ళకి స్వపరిపాలన ఉండాలన్న అవగాహన, సామ్రాజ్యవాదులతో తెగతెంపులు చేసుకోవాలన్న

ప్రోగ్రాంవున్నా సరైన పునాది లేదు. పైగా సంస్కరణల విషయంలో అభివృద్ధి నిరోధకంగా వ్యవహరించి 1890లో గోసంరక్షణ సంఘాన్ని నెలకొల్పి, పెళ్ళికి కనీస వయస్సుని 10 నుండి 12 సం॥లకి పెంచిన శాసనాన్ని వ్యతిరేకిస్తూ వుద్యమించి, శివాజీ ఉత్సవాలు, గణేశ్ పూజలు ప్రారంభించి కలకత్తాలో కాళీ పూజలు జరిపి మత పరమైన పేర్లతో యువజన సంఘాలు, వ్యాయామశాలలు ఆరంభించారు. సామ్రాజ్యవాద పీడనవల్ల నలిగిపోతూ, భవిష్యత్తు అంధకారంగా వున్న విద్యార్థికులైన యువకులను, సామాన్య మధ్యతరగతి ప్రజలకు పరాయి పాలన బెడద వదిలితేగాని, లాభంలేదని గ్రహించి వీరిపట్ల ఆకర్షితులయ్యారు. కాని ప్రజా పునాది లేని ఈ తీవ్రవాదం మాటల్లోనే మిగిలిపోయింది.

ఇక 1905 లో రెండు మహత్తర పరిణామాలు జరిగాయి. మొదటిది రష్యా జారుని జపాన్ ఓడించడము. చరిత్రలో మొదటిసారిగా ఆసియాలోని ఒకదేశం యూరపులోని బ్రహ్మాండమైన ఒక సామ్రాజ్యవాదంపై విజయం సాధించడం ఆసియా ఖండ ప్రజలలో సంచలనము కలిగించింది. రెండవది రష్యాలో ప్రారంభమైన మొదటి శ్రామిక వర్గ విప్లవం (1905) ఇది చివరకు అణచివేయబడినా పాలకవర్గాల బలహీనతను, కార్మికుల విప్లవ శక్తిని బహిర్గతపరచింది. వీటి ప్రభావం భారతదేశంపై కూడా పడింది.

ఇదేకాలంలో మనదేశంలో స్వదేశీ చేతి వృత్తులు నాశనం కావడం, ఇనుము, అల్యూమినియం వంటి లోహాలు చౌకగా దిగుమతి అవడంతో వ్యాపారుల సంఖ్య పెరిగి కార్మికుల సంఖ్య తగ్గడం, ఎగుమతి దిగుమతి సుంకాలలో మార్పులు, హోం చార్జీల పేరుతో దోపిడీ వగైరా కారణాల వలన దేశంలోని బ్రిటీషు వారిపట్ల అసంతృప్తి, అశాంతి నెలకొంది. అదే సమయంలో రాజకీయాలలోను, సాంఘికోద్యమం లోనూ ప్రథమ స్థానంలో వున్న బెంగాలుని బ్రిటీషు పాలకులు విభజించడము ఉద్యమానికి నాంది పలికింది. 1905 ఆగస్టు 5న విదేశీ వస్తువుల బహిష్కరణ ఆరంభమయింది. ఇది కాంగ్రెసులోని అతివాదుల కార్యక్రమము. మిగిలినవారు కొన్ని షరతులతో కూడిన మద్దతునిచ్చారు.

1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ అతివాదుల ప్రభావంతో వెనుకటి కార్యక్రమంకన్నా భిన్నమైన మార్గాన్ని చేపట్టింది. అది



లకు సంబంధించిన 20 వేలమంది నావికులు సమ్మెకు దిగారు. ఈ సమ్మె భారత నౌకాదళంలోని యితర యుద్ధ నౌకలకు కూడా వ్యాపించింది. ఇంతలో చేరిన కరాచీ లోని "హిందూస్తాన్" అనే నౌక తర్వాత సాయుధ తిరుగుబాటు చేసింది. 'బ్రిటీష్ సామ్రాజ్యవాదం నశించాలని, ఆజాద్ ఫౌజు, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనే' తదితర డిమాండ్స్ పెట్టారు. బొంబాయి ప్రజలు ఈ నావికాదళం తిరుగుబాటుకు మద్దతుగా ఆహారం తదితర వస్తువులు సహాయం చేయడమే గాక సమ్మె, హర్తాళ్ కూడా నిర్వహించారు. బొంబాయి ట్రేడ్ యూనియన్లు తమ మద్దతును తెలిపాయి. పోలీసు, మిలటరీ బలగాలు ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరుపగా అందులో (ఫిబ్రవరి 21-23 లోగా) 250 మంది చనిపోయినట్లు అధికారిక లెక్కలే తెలిపాయి. కాంగ్రెసువారు ఈ తిరుగుబాటును ఖండించి, విఫలం చేశారు. బ్రిటీష్‌వారు దానిని అణచివేశారు. బోసు నాయకత్వాన ఏర్పడిన 'ఆజాద్ హింద్ ఫౌజ్' సైనికులపై జరుపుతున్న విచారణను ఆపివేసి, వారిని విడుదల చేయవలసిందిగా దేశంలోని వివిధ నగరాల్లో ప్రదర్శనలు పెద్దఎత్తున జరిగాయి. తంతితపాల వుద్యోగులు, రైల్వే కార్మికులు, రాయల్ వైమానిక దళం సమ్మెలు నిర్వహించాయి. స్వదేశీ సంస్థానాల్లో 'బాధ్యతాయుత ప్రభుత్వ ఏర్పాటు కోసం' సత్యాగ్రహాలు ప్రారంభమైనాయి. జమిందారీ ప్రాంతంలో భూమికోసం పోరాటాలు ఆరంభమైనాయి.

ఈ సమయంలోనే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఆరంభమైంది. 1946-48 వరకు నిజాంకు వ్యతిరేకంగా పోరాటం సాగించి, ఆ తర్వాత 51 వరకు యూనియన్ సైన్యాలతో వీరోచితంగా పోరాటం జరిపారు. ఈ క్రమంలో మూడు వేల గ్రామాలు విముక్తమయ్యాయి. పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలు పంచుకున్నారు. గెరిల్లా పోరాటం అత్యున్నత స్థాయిలో సాగింది. బెంగాల్‌లో తెభాగ పోరాటం, మలబార్‌లో పునప్రా-వాయలర్‌లోనూ, యునైటెడ్ ప్రోవిన్స్‌లోనూ, బీహార్‌లోను రైతాంగ పోరాటాలు, మహారాష్ట్రలో వర్లి తిరుగుబాటు, తిరువాన్కూర్, కొచ్చిన్, నీలగిరి తదితర సంస్థానాలలో పోరాటాలు చెలరేగాయి.

స్వదేశీ సంస్థానాలలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, దేశమంతటా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రదర్శనలు, సమ్మెలు, తిరుగుబాట్లు కొనసాగాయి.

## 12) 1947లో 'అధికార మార్పిడి' ఏ పరిస్థితుల్లో జరిగింది ?

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న కాలంలో ఆసియా, ఆఫ్రికా, దక్షిణ

అరెస్టు చేయవచ్చు. ఉత్తర్వులు ధిక్కరించారని పెనాల్టి వేయవచ్చు. పురిశిక్షలు - యావజ్జీవ ద్వీపాంతర శిక్షలు విధించే అధికారం బ్రిటీష్ వారికి సంక్రమించింది.

సెప్టెంబర్ 14న 'యుద్ధంలో భాగస్తులం కామని, ఇందులో మేమేమి సహాకరించలేమని' కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానించింది.

అక్టోబర్ 2న 90,000 మంది బొంబాయి కార్మికులు సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా ఒకరోజు రాజకీయ సమ్మెను నిర్వహించారు.

1940 జులైలో 'కేంద్రంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనే' కాంగ్రెసు తీర్మానాన్ని బ్రిటీష్‌వారు తిరస్కరించారు. దీనికి ప్రతిగా కాంగ్రెసు ఆందోళనకు ఉపక్రమించింది. 'ఈసారి సత్యాగ్రహుల జాబితాను గాంధీ ఆమోదించిన తర్వాతే సత్యాగ్రహంలో పాల్గొనాలనే' నిబంధన పెట్టారు. అయినప్పటికీ ఈ సందర్భంగా 20 వేలకు పైగా ప్రజలు అరెస్టయ్యారు.

1941లో సోవియట్ యూనియన్‌పై జర్మనీ దాడి చేయడంతో యుద్ధ స్వభావంలో మార్పు వచ్చింది. డిసెంబర్ ఆఖరున జరిగిన బార్డోలి తీర్మానంలో మిత్రరాజ్యాలతో చేరి అక్షరాజ్యాలను సాయుధంగా నిరోధించటానికి అంగీకరించింది. అయితే జాతీయ ప్రభుత్వం క్రిందే ఈ సైనిక సమీకరణ చేయాలని షరతు విధించారు. దీన్ని బ్రిటీష్‌వారు ఆమోదించలేదు. గాంధీ 'జపాన్‌ను అహింసతో నిరోధించాలనీ, బ్రిటన్‌కు సహాయ నిరాకరణ చేయాలని, మిత్రరాజ్య సమితికి సానుభూతి చూపాలని' ప్రతిపాదించగా – కాంగ్రెసు సహాయ నిరాకరణ చేయాలనే తీర్మానాన్నే ఆమోదించింది.

1942 ఆగస్టు 8న 'క్విట్ ఇండియా' నినాదాన్నిచ్చారు. ప్రజలు పెద్దఎత్తున ప్రతిస్పందించారు. దేశవ్యాపిత ఆందోళన పెల్లుబికింది. రైల్వేస్టేషన్లు, పోస్టాఫీసులు దగ్ధం చేశారు. టెలిఫోన్ తీగలు కత్తిరించి, రైల్వేలైన్లు పెరికించివేశారు. 1941 ఆగస్టు 9 నుండి 1942 డిసెంబర్ 31 నాటికి 940 మంది పోలీసు, మిలటరీ కాల్పుల్లో మరణించగా, లక్షకుపైగా ప్రజలు జైలు పాలయ్యారు.

యుద్ధానంతర విప్లవ వెల్లువ : అంతర్జాతీయంగా విప్లవకర పరిస్థితులు ఏర్పడిన ఈ సమయంలో భారతదేశంలో కూడా విప్లవ పోరాటాలు చెలరేగాయి. 1946లో బొంబాయిలో ఫిబ్రవరి 18న బ్రిటీష్ నావికాదళంలోని 20 నౌక



1. ప్రప్రథమంగా 'స్వరాజ్య'మనే ఆశయాన్ని ప్రకటించింది. కాని, ఈ 'స్వరాజ్యం' బ్రిటీష్ సామ్రాజ్యంలో అంతర్గత భాగంగా వుంటూ భారతదేశ స్వపరిపాలనగా వుండాలని నిర్వచించారు.

2. విదేశీ వస్తు బహిష్కరణను సంపూర్ణంగా బలపరచటం

3. స్వదేశీ వుద్యమము ఆరంభం (స్వదేశీ పరిశ్రమలను బలపర్చటము, స్వదేశీ వస్తువులను వాడటం)

4. జాతీయ విద్యను నేర్పమని ఆదేశించడం –

మరోప్రక్క టెరరిస్టు ఉద్యమము బయలుదేరింది. 1901లో సూరత్‌లో జరిగిన సమావేశంలో మితవాదులు కాంగ్రెసు నుండి విడిపోయారు. విడిపోయి లిబరల్ ఫెడరేషన్ ఏర్పరచారు. ఇదే సమయంలో బ్రిటీష్ ప్రభుత్వ నిర్బంధం పెరిగింది. 1907లో రాజద్రోహచట్టము, 1910లో దారుణమైన ప్రెస్ యాక్ట్ ప్రవేశపెట్టారు. అనేకమంది అతివాదులని అరెస్టు చేసి విచారణ లేకుండా ప్రవాసానికి పంపారు. అలాగే ఒక పత్రికలో వ్రాసిన వ్యాసంఫలితంగా తిలక్‌మీద రాజద్రోహం మోపి 1908లో ఆరేళ్ళ శిక్ష వేసి బర్మాలో మాండలే జైలులో నిర్బంధించారు. పంజాబులో రైతుల తిరుగుబాట్లను దారుణంగా అణచివేశారు. తిలక్ అరెస్టుకు వ్యతిరేకంగా బొంబాయిలో బట్టల మిల్లు కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెచేశారు. ఇది ఎంతో చారిత్రాత్మకమైనది. ఎందుకంటే ఇది భారత కార్మికవర్గం సంఘటితంగా పాల్గొన్న తొలి రాజకీయ సంఘటన. దీన్ని భవిష్యత్ కార్మిక్రమానికి సూచనగా కామ్రేడ్ లెనిన్ పేర్కొన్నారు. అతివాదుల అరెస్టువలన కాంగ్రెసు మళ్ళీ మితవాదుల ఆట పట్టయింది. వారు మళ్ళీ బ్రిటీషు వారితో రాయితీలకై సంప్రదింపులు సాగించారు. ఫలితంగా 'మింటో-మార్లే' సంస్కరణలు అమలులోకి వచ్చాయి. వాటి ప్రకారం కౌన్సిళ్ళలో భారతీయుల సంఖ్య పెరిగింది. అంటే వైశ్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్ళలోకి (Central legislative council) మైనారిటీ సభ్యులు పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడతారు. (కాని భూస్వాముల ప్రతినిధులు,ముస్లిం ప్రతినిధులు మాత్రం డైరెక్టుగా ఎన్నుకోబడతారు). రాష్ట్ర కౌన్సిళ్ళకు మెజారిటీ సభ్యులు కొంతమంది పరోక్ష ఎన్నికలు, కొంతమంది ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోబడతాను. ఈ కౌన్సిళ్ళ అధికారాలు పరిమితం. పరిపాలనా యంత్రాంగం

మీదగాని, ప్రభుత్వ ఆదాయ వ్యయాలమీద గాని వీటికేమీ అధికారం లేదు. అవి ఏమైనా చట్టాలు చేసినా వైస్రాయి వాటిని వీటో చేయవచ్చును. ఇలాంటి సంస్కరణలు మితవాదులు మాత్రం హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

అంతేగాక 1910లో కొత్త వైస్రాయికి ఘనంగా స్వాగతమిచ్చి వారి స్వామి భక్తిని చాటుకున్నారు. విదేశీవస్తు బహిష్కరణల వల్ల 1911లో బెంగాల్ విభజన రద్దు అయింది. ఇది ఉద్యమానికి పాక్షిక విజయం.

మొత్తానికి అతివాదులు సాధించిన విజయాలు

1) ప్రపంచ రాజకీయల్లో భారతీయ స్వాతంత్ర్య అభిలాష ప్రధాన చర్చనీయాంశం అయింది.

2) సంపూర్ణ స్వాతంత్ర్య లక్ష్యం, దానికోసం పోరాటం బీజరూపం దాల్చాయి.

**రెండవ వెల్లువ 1919-22 :** 1914-1918 వరకు మొదటి ప్రపంచయుద్ధం జరిగింది. ఇది పూర్తిగా సామ్రాజ్యవాద యుద్ధం. ఇంగ్లాండు, ఫ్రాన్స్, జపాన్, అమెరికాలు ఒకపక్షం, జర్మనీ, ఆస్ట్రియా, హంగరీ, టర్కీ మరొక పక్షం. ఇది ప్రపంచ పునర్విభజనకోసం సాగిన యుద్ధం. ఇదంటే శ్రామిక వర్గానికిగానీ, వలసదేశ ప్రజలకుగానీ ఆసక్తిలేదు. ఇది తమ విముక్తికి మంచి అవకాశమని లెనిన్ నాయకత్వం క్రింది శ్రామికవర్గం నిరూపించింది. రష్యన్ బొల్షివిక్ పార్టీ ఒక్కటే "సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి" అన్న విప్లవ నినాదముతో పోరాటం సాగించటం ద్వారా 1917 అక్టోబర్‌లో ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యంగల సోషలిస్టు విప్లవాన్ని సాధించింది. ఇది ప్రపంచంలో విప్లవ వెల్లువని సృష్టించింది.

ప్రపంచ యుద్ధ ఫలితంగా ఇండియాలో నిర్బంధం పెరిగింది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా యాక్ట్ ప్రకటించబడింది. ఈ చట్టం క్రింద ఎందరో స్వాతంత్ర్య యోధుల్ని, విప్లవయోధుల్ని చెరసాలలో బంధించారు. ఈ సామ్రాజ్యవాద యుద్ధం మొదటి దశలో రాజకీయ ఉద్యమంలోని పైతరగతులవారు తమంత తాముగా బ్రిటిష్ వారికి సహాయాన్ని ప్రకటించారు. ముఖ్యంగా కాంగ్రెసులోని మితవాదులు తమ



పన్నును, సైనిక వ్యయాన్ని తగ్గించాలనీ, విదేశీ వస్త్రాలపై రక్షణ సుంకాన్ని విధించాలని తదితర అంశాలను ప్రకటించి, వీటిని అంగీకరిస్తే శాసనోల్లంఘన నిలిపివేస్తామని ప్రకటించారు.

1930 ఏప్రిల్‌లో దండియాత్రలో భాగంగా - ఉప్పు చట్టాన్ని ధిక్కరించడం, విదేశీ వస్తు బహిష్కరణ, విదేశీ అంగళ్ళ వద్ద, ప్రభుత్వ కల్లు, సారా అంగళ్ళ వద్దా పికెటింగ్ కార్యక్రమం యిచ్చారు.

ఏప్రిల్‌లో సమ్మెల పరంపర ప్రారంభమైనాయి. శక్తివంతమైన ప్రదర్శనలు నిర్వహించబడినాయి. బెంగాల్‌లోని చిట్టాకాంగు ఆయుధాగారం కొల్లగొట్టడం జరిగింది. సంయుక్త పరగణాలలో రైతులు పన్నుల నిరాకరణోద్యమం మొదలు పెట్టారు.

పెషావర్ పట్టణం ప్రజల చేతిలో 10 రోజులపాటు వుండిపోయింది. స్థానిక నాయకులను అరెస్టు చేసిన వెంటనే కోపోద్రేకులైన ప్రజలను అణచివేసేందుకు సైనికులను పంపగా - ఈ గార్వీలి రెండో దళంలోని రెండూ ప్లాటూన్ల హిందు సైనికులు ముస్లిం జన సమువాయంపై కాల్పులు చేయ నిరాకరించారు. ఏప్రిల్ 25 నుండి మే 4 వరకు పట్టణం ప్రజల చేతిలో వుండిపోయింది. చివరకు బ్రిటీష్ సేనలు విమానాల ద్వారా దాడి జరిపి ఆక్రమించుకున్నాయి. ఈ తిరుగుబాటులో పాల్గొన్న సైనికులకు పది సం॥ల నుండి యావజ్జీవ కారాగారశిక్ష, ద్వీపాంతర శిక్షలు విధించారు.

అలాగే పారిశ్రామిక పట్టణమైన షోలాపూర్‌లో కార్మికులు ఒక వారం పాటు పట్టణాన్ని స్వాధీనపరుచుకున్నారు.

1930 నుండి బ్రహ్మాండమైన శక్తితో ప్రారంభమైన ఉద్యమం 1934 మేలో కాంగ్రెస్‌పార్టీ వుద్యమం విరమించే వరకు సాగింది. 1934 నాటికి తానొక్కడినే శాసనోల్లంఘన చేస్తానని ప్రకటించి గాంధీ చివరకు దాన్ని ఆపివేశాడు. పైగా దానికి కారణం ప్రజలు సత్యాగ్రహ సూత్రాలు అనుసరించ నిరాకరించడమేనని నిందించాడు.

**క్విట్ ఇండియా వుద్యమం - 1942 :** 1939 సెప్టెంబర్ 3వ తేదీన 'ఇండియా డిఫెన్స్ ఆర్డినెన్స్' వచ్చింది. దీని ప్రకారం వారెంట్ లేకుండా

వర్కింగ్ కమిటీ తీర్మానానికి భిన్నంగా 'పన్నుల నిరాకరణ' కార్యక్రమం అనుమతి యిచ్చినట్లయితే, ప్రజల ఆందోళన దేశమంతటా వ్యాపించి మనదేశంలో సామ్రాజ్య వాదాన్నే గాక, భూస్వామ్య విధానాన్ని కూడా మట్టుపెట్టి వుండేది.

**మూడవ వెల్లువ 1930-34 :** 1924లో భారతదేశంలో క్రమంగా పెరుగుతున్న స్వదేశీ పరిశ్రమలను, వ్యాపారాన్ని దెబ్బతీయడం కోసం బ్రిటీష్ ప్రభుత్వం మన రూపాయి మారకపు రేటును పెంచింది. ఆర్థికరంగంలో ఇలా వుండగా రాజకీయ రంగంలో ముస్లింలీగ్ - కాంగ్రెస్ నుండి మళ్ళీ విడిపోయింది. మతపరమైన కొట్లాటలు ఆరంభమయ్యాయి. అప్పుడు ఎన్నికల బహిష్కరణను వ్యతిరేకిస్తూ, పోరాట పద్ధతిని మార్చాలని ప్రచారం చేస్తూ మోతీలాల్, సి.ఆర్.దాస్ తదితరులు స్వరాజ్ పార్టీని ఏర్పరచారు. గాంధీ తాత్కాలికంగా తెరమరుగయ్యాడు. కాని సారాంశంలో స్వరాజ్‌పార్టీ కూడా భూస్వాముల, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేదిగానే వుంది. 1923 ఎన్నికల్లో గెలిచింది. వ్యక్తిగత ఆస్తిని సమర్థించే వీరి పార్టీ విప్లవ వెల్లువను ఆర్పివేయడమే ధ్యేయంగా పెట్టుకుంది.

కాని 1927లో స్వరాజ్ పార్టీ ప్రజలకు దూరమైపోయిందని కనిపెట్టిన ప్రభుత్వం మళ్ళీ విజృంభించింది. రూపాయి విలువ మారకపు రేటును పెంచుతూ కరెన్సీ బిల్లు, బ్రిటీష్ పరిశ్రమలకు ఎక్కువ సౌకర్యాలు ఏర్పరచే స్టేట్ ప్రొడక్షన్ బిల్లు ప్రవేశపెట్టి ఇండియా రాజ్యాంగాన్ని నిర్ణయించడానికి సైమన్ కమీషన్ రానున్నట్లు ప్రకటించింది.

1928లో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ఎన్నో సమ్మెలు, పోరాటాలు జరిగాయి. అనేకచోట్ల టెర్రరిస్టు సంఘాలు ఏర్పడ్డాయి. భగత్‌సింగ్ తదితరులు సాండర్సుని హత్య చేయటం, కేంద్ర అసెంబ్లీలో బాంబులు విసిరి అరెస్టు కావడం జరిగింది.

1929 లాహోర్ కాంగ్రెసులో "పూర్ణ స్వరాజ్" పిలుపు యివ్వబడింది. జనవరి 30న 11 అంశాల ప్రణాళికను ప్రకటించారు. రూపాయి మారకం విలువ 1 షిల్లింగు 4 పెన్నీలు చేయాలని; పూర్తిగా మధ్యపాన నిషేధం పెట్టాలనీ; భూమి



స్వామిభక్తిని ప్రకటించుకున్నారు. పర్యవసానంగా బ్రిటీషువారు కాంగ్రెసుపట్ల కూడా ప్రత్యేకాభిమానాన్ని చూపించారు. యుద్ధకాలంలో జరిగిన కాంగ్రెసు మహా సభలకు ఆయా రాష్ట్రాల గవర్నర్లు హాజరయ్యారు.

ఈ సమయంలో గాంధీ స్వచ్ఛంద సేవకులతో 'వాలంటరీ అంబులెన్స్ కోర్' అనేదాన్ని ప్రారంభించి యువకులను సైన్యంలో చేరి, స్వరాజ్యం సాధించమని (బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని కాపాడవలసింది) కోరారు. ఆ యుద్ధం మొత్తంలో లక్షకుపైగా భారతీయ సైనికులు మరణించారు.

రాజకీయ నాయకులు నీరుగారిపోయినా యుద్ధక్రమంలో ప్రజాందోళన సన్నగిల్లిపోలేదు. ధరల పెరుగుదల, బలవంతపు యుద్ధనిధి, వసూళ్ళ ఫలితంగా ప్రజల దుస్థితి దుర్భరమైంది.

ఈ కాలంలోనే హరిదయాళ్ తదితరుల నాయకత్వాన దర్శి చెంచయ్య వంటి సభ్యులతో అమెరికాలో ఏర్పడిన భారతీయ సంస్థే గదర్ పార్టీ. ధనాన్ని, ఆయుధాలను ఇండియాకు పంపి సైన్యంలో పనిచేస్తూ తిరుగుబాట్లు తెచ్చి బ్రిటీషు ప్రభుత్వాన్ని కూలద్రోయటం ఈ గదర్ పార్టీ ధ్యేయం. కాని కొందరు ద్రోహులు అందించిన సమాచారం ఫలితంవల్ల వీరు జపాన్ ఓడలో ప్రయాణిస్తుండగా పట్టుబడ్డారు. వీరిలో కొందరిని కాల్చివేస్తే, కొందరిని ద్వీపాంతర శిక్షలు విధించగా, మిగిలినవారు ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరి జపాన్ వుద్యమంలో పనిచేశారు.

యుద్ధానంతరం పెద్ద జ్వరాలలో (ఇనఫ్లుయెంజా) మున్నెన్నడూ కనీవిననంత మంది 1కోటి 40 లక్షలమంది ప్రజలు చనిపోయారు.

1919లో దేశమంతటా విప్లవాందోళనలు చోటుచేసుకున్నాయి. కనీవినీ ఎరుగని వుధృతంగా సమ్మె ఉద్యమం విజృంభించింది. 1919 తొలిరోజుల్లో ప్రవేశపెట్టబడి, 1919 మార్చిలో రౌలట్ చట్టం అమలుకు వచ్చింది. 'విచారణ లేకుండా జైల్లో పెట్టడం' ఈ చట్టం యొక్క ముఖ్య వుద్దేశ్యం. గాంధీ తన దక్షిణాఫ్రికా అనుభవాన్ని కేంద్రీకరించి దీనికి వ్యతిరేకంగా శాంతియుత ప్రతిఘటన చేపట్టారు. హర్తాల్ పిలుపుకు ప్రజల వుధృతమైన స్పందన నాయకులను విభ్రాంతులను చేసింది. తర్వాత ఎన్నో ప్రదర్శనలు, సమ్మెలు జరిగాయి. అన్నిటికన్నా ముఖ్యంగా హిందూ-ముస్లిం ఐక్యత నెలకొంది.

పర్యవసానంగా నిర్బంధం పెరిగింది. 1919 ఏప్రిల్‌లో అమృతసర్‌లో జలియన్‌వాలాబాగ్ దురంతం జరిగింది. ఆ సంఘటనలో ప్రభుత్వ లెక్కల ననుసరించే 379 మంది మరణించగా, 1200 మంది గాయపడ్డారు.

1919 లో ముందుకురికిన ప్రజావుద్యమ ప్రవాహం 1920 లోనూ, 1921 లోనూ పురోగమిస్తూనే వుంది. ఈ సందర్భంలో (1920 సెప్టెంబర్‌లో) కాంగ్రెసు అహింసాయుత సహాయ నిరాకరణోద్యమం చేపట్టింది. దీనిలో 1) లెజిస్లేటర్లు, కోర్టులు, విద్యాసంస్థలు బహిష్కరించడం 2) ప్రతి యింట్లో నూలువడికి బట్టలు చేయడం 3) పన్నులు నిరాకరణ - దీనివలన కొత్త శాసనసభలకు మూడింట రెండువంతుల ఓటర్లు పాల్గొనలేదు. విద్యాలయాల బహిష్కరణ బాగా విజయవంతమైంది. విద్యార్థి సామాన్యం ఉత్సాహపూరితులై సహాయ నిరాకరణోద్యమం లోకి వచ్చారు. 1920 మొదటి ఆరునెలల్లో 200 సమ్మెలు జరిగి అందులో 15 లక్షలమంది కార్మికులు పాల్గొన్నారు.

1920 డిసెంబర్‌లో నాగపూర్ కాంగ్రెస్ మహాసభలో "స్వరాజ్యాన్ని శాంతియుతమైన న్యాయపద్ధతులతో సాధించుట" ఆశయమని ప్రకటించారు. 'స్వరాజ్యం' అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం గాంధీతో సహా కాంగ్రెస్ నాయకులెవరు యివ్వలేకపోయారు.

అయినా సహాయ నిరాకరణోద్యమంలోనే గొప్ప కార్మిక, రైతు పోరాటాలుబయలుదేరాయి. బెంగాల్, అస్సాం రైల్వేలో కార్మికుల సమ్మె, మిడ్నపూర్‌లో పన్నుల నిరాకరణోద్యమం, మలబార్‌లో మెప్లా రైతుల తిరుగుబాటు, పంజాబ్‌లో ధనిక మహందులకు వ్యతిరేకంగా సాగిన అకాలీ రైతాంగ పోరాటం, అక్కడే భూమి సమస్యపై కేంద్రీకరింపబడిన బబ్బర్ అకాలీ వుద్యమము కొన్ని ఉదాహరణలు.

ఈ విప్లవ పరిస్థితిని మరిపించి ప్రజలలో రాజభక్తిని ప్రేరేపించడం కోసం వేల్స్ యువరాజు పర్యటన ఏర్పాటయింది. కాని ఆనాడు (1921 నవంబర్ 14) అతన్ని ప్రదర్శనలు, బంద్‌లు, సమ్మెలు ఆహ్వానించాయి. ఈ నిరసన వెల్లువను అతి క్రూరంగా అణచబోయిన ప్రభుత్వ ప్రయత్నాలన్నిటినీ ప్రజలు ప్రతిఘటించారు. అనేక కొట్లాటలు జరిగాయి. వీటిని నిరోధించలేకపోయిన గాంధీ 'స్వరాజ్యం కంపు కొడుతుందని' ప్రకటించారు.



అప్పుడే జాతీయ వాలంటర్ల వుద్యమం ప్రారంభమయింది. యూనిఫారంలో కవాతుచేసే ఈ వాలంటీర్లు విదేశీ వస్తు బహిష్కరణ, హర్తాళ్ళు జయప్రదం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అప్పుడు ఎందరో కాంగ్రెసు నాయకులు అరెస్టయ్యారు. కాంగ్రెసు అంతా గాంధీ నాయకత్వంలోకి వచ్చింది. 1921 అహమ్మదాబాద్ కాంగ్రెసు ఏమి నిర్ణయాలు చేయకుండానే ముగిసింది. అందులోనే తిరోగమన భావాల బీజాలు వున్నట్లు బ్రిటీషు పాలకులు కనిపెట్టారు అందరి కళ్ళు గాంధీపైనే నిలిచాయి. కాని అతని నోటివెంట పన్నుల నిరాకరణ గురించి ఒక్కమాటకూడా రాలేదు. మొగ్గలోనే వున్న కమ్యూనిస్టుపార్టీ తన ప్రణాళికలో కార్మికుల, రైతుల డిమాండ్లను కాంగ్రెసు దృష్టిలో వుంచుకుంటే మొత్తం ప్రజానీకం అండతో ఎన్ని అడ్డంకులనైనా దాటేయవచ్చునని హెచ్చరించింది. అయినా గాంధీ పన్నుల విషయం ఎత్తలేదు. తర్వాత నెలంతా పన్నుల నిరాకరణోద్యమం ఆరంభించడానికి గాంధీ అనుమతి కోరారు. కాని అతను జవాబు యివ్వలేదు. గుంటూరు జిల్లా మాత్రము అనుమతి లేకుండానే పన్నుల నిరాకరణోద్యమ కార్యక్రమాన్ని చేపట్టింది. కాని, గాంధీ ఆ వెనువెంటనే దాన్ని ఆపు చేయించాడు. అప్పుడు 'బార్డోలీ' అనే చిన్న జిల్లాను ఎంచుకొని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, నిర్బంధ విధానాన్ని సడలింప జేయాలనీ, లేకపోతే ఆ జిల్లాలో (మాత్రమే) ప్రజా శాసనోల్లంఘన ఆరంభమవుతుందని వైస్రాయికి అల్టిమేటమ్ యిచ్చాడు.

ఇంతలో యునైటెడ్ ప్రావిన్స్‌లో చౌరీచౌరా అనే చిన్న గ్రామములో కోపోద్రేకులైన రైతులు, గ్రామ పోలీస్‌స్టేషన్‌పై దాడిచేసి, దాన్ని తగులబెట్టగా అందులో 22 మంది పోలీసులు సజీవదహనానికి గురయ్యారు. భారతీయ విప్లవానికి మలుపు తీసుకరావలసిన ఈ సంఘటన గాంధీని కలవరపరిచింది. వెంటనే బార్డోలిలో వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, జైళ్ళలోని నాయకులెవర్ని సంప్రదించకుండానే "పోలీసులను అమానుషంగా ఖూనీచేసి స్వేచ్ఛగా పోలీసు ఠాణాను కాల్చివేసిన, చౌరీచౌరాలోని గుంపుల అమానుష చర్యను వర్కింగ్ కమిటి తీవ్రంగా ఖండిస్తున్నదనే"- తీర్మానం చేసి సమిష్టి సత్యాగ్రహాన్నే కాక, సత్యాగ్రహాన్నంతటినీ, సభలు పెట్టడంకూడా ఆపివేయాలని నిర్ణయించి; అస్థానే వడకం, మద్యపాన నిరోధం, విద్యావ్యాప్తి మొ॥న 'నిర్మాణాత్మ కార్యక్రమం' చేపట్టాలని నిర్ణయించారు. "భూమిపన్ను మొదలైన ప్రభుత్వాని కివ్వవలసిన పన్నులను ఇవ్వాలనే" బార్డోలి

అంతా ఒకటేననీ, ఒకరినొకరు ఆదుకోవడం ద్వారానే భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలను ఎదుర్కొనగలమనీ పీడిత ప్రజలకు వివరించి వారిలో వర్గ చైతన్యం, సంఘటిత శక్తిని పెంపొందింపచేయాలి.

వెనుకబడ్డ, షెడ్యూల్డు కులాలపై కొనసాగింపబడుతున్న సాంఘిక దురంతాలను జనరల్‌గా కులవ్యవస్థతో ముడిపెట్టి ప్రజాతంత్ర సమాజ స్థాపనతోపాటు వాటంతటవిగానే ఆ దురంతాలు నశిస్తాయని ఉపేక్షించటం పొరపాటు. ఆ దురంతాలను ప్రతిఘటించడానికి కార్మికవర్గం ఆయా కులాలకు చెందినవారిని సంఘటితపరచి నాయకత్వం వహించాలి. ఆ పోరాటానికి మద్దత్తుగా అగ్రకులాలనబడేవాటికి చెందిన పీడిత ప్రజల్ని సైతం సమీకరించ ప్రయత్నించాలి. యాదృచ్ఛికంగా గానీ, ప్లాను ప్రకారం రెచ్చగొట్టబడటం ద్వారాగానీ ఉత్పన్నమయే కుల సమస్యలన్నిటినీ భూస్వాములకు వ్యతిరేకంగా పీడిత ప్రజలందరినీ సమైక్యపరచే లక్ష్యంతో పరిష్కరించడం ద్వారా వ్యవసాయ విప్లవాన్ని ముందుకు తీసికొనిపోవాలి.

## 22) బహుజాతులకు నిలయమైన మనదేశంలో పెంపొందుతున్న జాతుల సమస్యకు సరైన పరిష్కారమార్గం ఏమిటి ?

యూరపులో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్న కాలంలోనే మన దేశం బ్రిటీషు వలసగా తయారయింది. సామ్రాజ్యవాదుల ఆధిపత్యం కిందనే మన దేశంలో పెట్టుబడిదారీ ఆర్థిక సంబంధాలు నెలకొన్నాయి. అంతకు పూర్వం వున్న స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థ నశించిపోయింది కాని దానిస్థానే పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందలేదు. మార్క్స్ అన్నట్టు పాతవిధానం నశించిపోయింది కాని కొత్తవిధానం సృష్టింపబడలేదు. ఫ్యూడల్ వ్యతిరేక ఉద్యమం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగానే కొనసాగింది. సామ్రాజ్యవాదానికీ, మొత్తం ప్రజానీకానికీ మధ్యనున్న వైరుధ్యమే ప్రధాన వైరుధ్యంగా ముందుకొచ్చింది. అందువల్ల మనదేశంలో జాతీయ చైతన్యం సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యంలో భాగంగానే రూపొందింది. బెంగాలు విభజనకు వ్యతిరేకంగా అచ్చట జరిగిన పోరాటం మనదేశంలో జాతీయోద్యమం (జాతుల ఉద్యమం) ఆరంభానికి నాంది. ఆ ఉద్యమం నుండి పొందిన ఉత్తేజమే ఆంధ్రజాతి



సి. పి. ఐ. పై నిర్బంధం తీవ్రతరమైంది. **1941**లో జర్మన్ నిరాక్రమణ సంధిని ఉల్లంఘించి సోవియట్ యూనియన్‌పై దాడిచేసిన అనంతరం - ప్రపంచంలో సోవియట్ యూనియన్‌తో సహా మిత్రపక్షాల కూటమి ఒకటి అవతరించింది. ఆ పరిస్థితుల్లో సామ్రాజ్యవాద యుద్ధం - ఫాసిస్టు వ్యతిరేక యుద్ధంగా మారిపోయింది. ఆ పరిస్థితుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ దానిని ప్రజాయుద్ధంగా ప్రకటించింది. దీనిలో మిత్రపక్షాలలో భాగస్వామియైన బ్రిటన్ **1942**లో సి. పి. ఐ. పై వున్న నిషేధాన్ని తొలగించింది. అప్పటినుండి యుద్ధం ముగిసేవరకు 'ప్రజా యుద్ధానికి' సహకరించడం పేరిట తమ బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని పూర్తిగా వదులుకొని బ్రిటన్‌కు తోకగా మారిపోయింది. ఈ కాలంలోనే కాంగ్రెసువారు 'క్విట్ ఇండియా' నినాదాన్నిచ్చి ప్రజాందోళనను చేపట్టడంతో వేలాదిమంది జైళ్ళపాలై, దేశమంతటా బ్రిటిష్ వ్యతిరేకత తీవ్రతరమైంది. ఈ సమయంలో సి. పి. ఐ. ప్రజా యుద్ధం బలపరచడం పేరిట బ్రిటన్ అనుకూల వైఖరి చేపట్టడం వలన ప్రజానీకం నుండి పూర్తిగా వేరైపోయింది.

ఆ తర్వాత యుద్ధానంతరం వచ్చిన విప్లవ వెల్లువకి నాయకత్వం వహించింది కాని, అప్పటికే యుద్ధకాలంలో తీసుకున్న వైఖరివలన ప్రజల్లో విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయి, ఈ వెల్లువను జాతీయ విముక్తికై ఎక్కుపెట్టలేకపోయింది. ఈ సమయంలో తేభాగా, తెలంగాణా సాయుధ పోరాటం, వర్లి ఆదివాసుల తిరుగుబాటు, మలబార్, తంజావూర్ రైతుల పోరాటం; క్విట్ కాశ్మీర్ వుద్యమం; పునప్రా-వాయలర్ రైతాంగ పోరాటాలు, నావికాదళం తిరుగుబాట్లు చెప్పుకోదగ్గ ప్రజాపోరాటాలు. మొదట్లో వీటన్నిటిలో నాయకత్వం వహించినా, వీటిని జాతీయ విముక్తి పోరాట దిశగా మలచలేకపోయింది. పైగా వాటిని విరమించటమేగాక- వాటినుండి వేరుపరుచుకోవటాన్కి కూడా ఆ తర్వాత కాలంలో వెనుకాడలేదు. అలాగే తెలంగాణా సాయుధ పోరాటం జరుపుతున్న కమ్యూనిస్టులు తాము "నూతన ప్రజాస్వామిక విప్లవ"-మార్గాన్ని అనుసరిస్తున్నామని స్పష్టం చేయగా, రణదీవే ఆ సిద్ధాంతాన్ని తిరస్కరిస్తూ "అతివాద పదజాలం"ముసుగుక్రింద "సిగ్గుమాలిన సామరస్య సిద్ధాంతం" అని దాన్ని త్రోసిపుచ్చారు.

తర్వాత 'అధికార మార్పిడి' సమయంలో సి. పి. ఐ. తీర్మానంలో కాంగ్రెసు రాజీధోరణిని ఖండించినా "జాతీయ పురోగతికి క్రొత్త అవకాశాలు ఏర్పడినవని,

కాంగ్రెసు తాను ప్రకటించిన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక కార్యక్రమాన్ని త్వరలో ఆచరణలో పెడుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ ఆశిస్తున్నట్లుగా" ప్రకటించింది.

**కమ్యూనిస్టు పార్టీ విఫలత : ప్రధానమైన కారణాలు :**

1) దేశంలో అత్యధిక మెజారిటీ ప్రజల మనోభావాలను ప్రతిబింబించడంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఎప్పుడో విఫలమయింది. అందుకోసం జాతీయ స్రవంతిలో పాల్గొనకుండా అంచున నిలబడిపోయింది. ఈ బలహీనతను గాంధీ బాగా వినియోగించుకున్నాడు.

2) వలసవాద వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించడంలోనూ, కమ్యూనిస్టు ఉద్యమ సాంప్రదాయాలను నెలకొల్పడంలోనూ విఫలం అయింది.

3) విప్లవ పోరాట నిర్వహణకు స్వతంత్ర వ్యూహం, ఎత్తుగడలు అనుసరించడంలో పూర్తిగా విఫలం కావడం. దీనివల్ల సామ్రాజ్యవాద వ్యతిరేక వుద్యమంలో కమ్యూనిస్టు పార్టీకి వాస్తవంగా స్థానం లేకుండాపోయింది. సి. పి. ఐ. ఏర్పడిన రెండు దశాబ్దాల తర్వాత కూడా కార్యక్రమాన్ని ప్రకటించలేకపోయింది.

4) వామపక్ష జాతీయవాద ప్రభావంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొట్టుకు పోయింది. కార్మికవర్గ నాయకత్వాన్ని నెలకొల్పలేక పోయింది.

5) విప్లవకర పార్టీ నిర్మాణం పట్లను: ప్రజాసైన్య నిర్మాణం పట్లను స్పష్టమైన అవగాహన లేకపోవడం జరిగింది.

6) చైనా కమ్యూనిస్టు పార్టీ సాధించిన విప్లవ విజయాలనుండి నేర్చుకునేందుకు తిరస్కరించింది.

7) బూర్జువా ఐక్య సంఘటన నిర్మాణం పట్ల సరియైన అవగాహన లేకపోవడం: ఒకే సమయంలో బూర్జువాజీతో ఐక్యత-పోరాటానికి బదులు, ఐక్యత లేకుంటే పోరాటం అనే నినాదాన్ని అనుసరించింది. అందుకే మన జాతీయోద్యమంలో సి. పి. ఐ. అగ్రస్థానంలో నిలువలేకపోయింది. రైతాంగంలో ప్రజా పునాదిని ఏర్పరచుకోలేకపోయింది. ఆ పోరాటాన్ని కార్మికవర్గ నాయకత్వం క్రింద నడుపలేకపోయింది.



శంలో ఈనాడు వర్గసమస్యయే. ప్రస్తుతం మనసమాజంలో కొనసాగుతున్న వివిధ వైరుధ్యాలలో ఫ్యూడలిజానికీ విశాల జనసామాన్యానికీ మధ్యగల వైరుధ్యం ప్రధానమైనది. ఈ వైరుధ్యం కులాల రూపంలో ఎలా ప్రతిబింబిస్తుందో చూద్దాం. రైతాంగంలో ఫ్యూడల్ భూస్వాములుగానీ, పెట్టుబడిదారీ భూస్వాములుగానీ సగటున ఆరు, ఏడు శాతానికి మించి వుండరు. నేటి కులాల ప్రకారం నూటికి 90కి పైగా భూస్వాముల కుటుంబాలు అగ్రకులాలని చెప్పబడే బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, రెడ్డి, కమ్మ, వెలమ, కాపు కులాలకు చెందినవే. అలానే వెనకబడిన కులాలని చెప్పబడే యాదవ, చాకలి, మంగలి, పెరిక, గౌడ, మున్నూరు కాపు వగైరా కులాలకూ, షెడ్యూల్డు కులాలుగా పిలవబడుతున్న మాల, మాదిగ, డెక్కలి, నేతకాని వగైరా కులాలకూ చెందిన కుటుంబాలలో నూటికి 90కి మించి కేవలం నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీలు. అందులో ప్రత్యేకించి హరిజనులలో నూటికి 95 కుటుంబాలకు పైగా కేవలం వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారు. అందువల్ల కుల ప్రాతిపదికపై చూస్తే ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసుగానున్న వ్యవసాయక విప్లవం అగ్రకులాలనబడే వాటికీ, వెనుకబడిన కులాలనబడే వాటికీ మధ్యనే కొనసాగుతుందని బోధపడుతుంది. అందుకనే ప్రపంచమంతటా జాతుల సమస్య ఎలా సారాంశంలో వర్గ సమస్యయో, అలా మనదేశంలో కులసమస్య కూడా సారాంశంలో వర్గ సమస్యయే.

అయితే బహిరంగంగా, ప్రజాస్వామిక విప్లవమన్నా వ్యవసాయక విప్లవమన్నా అగ్రకులాలకు వ్యతిరేకంగా వెనుకబడిన కులాలు చేయవలసిన విప్లవమేనని సూటిగా సిద్ధాంతీకరించటం తప్పు. ఎందుకంటే భూస్వాములలో 90 శాతం అగ్రకులాలనబడే వాటికి చెందియున్నారేగాని ఆ కులాలకు చెందిన మొత్తం ప్రజానీకంలో అత్యధిక భాగం ఏదో ఓ రూపంలో భూస్వాముల దోపిడికి లేదా అణచివేతకు గురి అవుతున్నవారే. అలానే వెనుకబడిన కులాలనబడే వాటిలో కూడా 90 శాతం నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీలే అయినా అందులో నూటికి యే ఒకరిద్దరో భూస్వాములుగానీ, దళారీ లేదా బ్యూరాక్రటిక్ బూర్జువావర్గాలకు చెందినవారుగాని లేకపోలేదు. పనిగట్టుకుని పాలకవర్గాలు వెనుకబడిన కులాలలో అలాంటి ఏజంట్లను సృష్టిస్తున్నాయి. పీడిత వర్గాలను చీల్చడానికి పాలకవర్గాలకు సులువైన పద్ధతులలో అది ఒకటి. అందువల్ల పీడిత ప్రజలందరినీ వర్గ పునాదులపై సంఘటితపరచడానికి కార్మికవర్గం పూనుకోవాలి. ఎన్ని కులాలక్రింద విభజింపబడినా పీడితు

మవుతుంది. యంత్రాభివృద్ధికీ, యంత్ర నిర్వహణకూ అనుకూలంగా ఆ విభజన వుంటుంది. ఒకే కుటుంబానికి చెందిన ఒకరు డ్రైవరు కాగా, అదే కుటుంబానికి చెందిన మరొకరు అదే ఫ్యాక్టరీలో పద్దులు రాసే గుమస్తాగా వుండవచ్చు. అంటే కుటుంబం అంతా ఒకే వృత్తికి పరిమితం కావడం అంతరిస్తుంది. అది ఎప్పుడు అంతరిస్తుందో అప్పుడే ఒకే వృత్తి చేసేవారంతా ఒకే కులమనే వ్యవస్థకు ఆధారంగా వున్న భౌతిక పునాదికూడా దెబ్బతినిపోతుంది. అంతేకాదు యంత్రాల్తో ఉత్పత్తి ఆరంభమయిన తరువాత ఫ్యూడల్ ఆర్థిక విధానంలోలాగ యే ఒక్క పనీ సంపూర్ణంగా ఒకరే చేయగల పరిస్థితి కూడ అంతరిస్తుంది. వెల్డరు చేయవలసిన పని ఫిట్టరుకు తెలియదు. ఫిట్టరు చేయగల పని మరొకరికి తెలియదు. వారందరి శ్రమ కలిస్తేగాని విలువను సంతరించుకున్న యే సరుకూ తయారుకాదు. ఆ విధంగా ఫ్యూడల్ ఆర్థిక విధానం స్థానే పెట్టుబడిదారీ ఆర్థిక విధానం అమలులోకి వచ్చే క్రమానికి అనుగుణంగా శ్రమవిభజన బహుముఖంగా విస్తరించి, ఒకే కులం వారందరికీ ఒకే పనివిభజన అనే సంగతి అలావుంచి, ఒకే కుటుంబం వారందరికీ ఒకే రకమయిన శ్రమవిభజన అనేదానికి కూడా ఆస్కారం లేకుండాపోయి, కులవ్యవస్థ ఆవిర్భవించడానికి గల భౌతికపునాది శిథిలమయిపోతుంది.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందిన తర్వాత కూడా కులవ్యవస్థ అవశేషాలు మిగిలివుండవచ్చు. అయితే పెట్టుబడిదారులు తమ స్వప్రయోజనాలు సాధించుకోవడానికే అవి ఉపకరిస్తాయి. కాని కులవ్యవస్థ యొక్క అస్తిత్వానికి గల పునాది రద్దు కావడంతో పెట్టుబడిదారీ విధానం అమలులోవున్న దశలోనే అది దుర్బలమై చివరకు సోషలిస్టు సమాజంలో వర్గాలు సమూలంగా రద్దయి, ఉత్పత్తి మరింత కేంద్రీకృతమయి మానవుల మధ్య శ్రమ విభజన మరింత ఉన్నతస్థాయి నందుకోగా దాని అవశేషాలు సైతం సమూలంగా అంతరించడం అనివార్యం. ఇదీ కులవ్యవస్థయొక్క ఆద్యంతాల పరిణామక్రమం. దీన్ననుసరించి పీడిత ప్రజలందరిలోనూ కుల చైతన్యం స్థానే వర్గ చైతన్యాన్ని పెంపొందింపచేసి, వర్గ పునాదులపై వారిని సంఘటితపరచి, కార్మికవర్గ నాయకత్వం క్రింద జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేయడంలో భాగంగానే కుల సమస్య పరిష్కారమవుతుంది.

మనదేశంలోని కులవ్యవస్థ స్వభావాన్ననుసరించి కులాల సమస్య సారాం



8) జర్మన్ ఫాసిజం ప్రారంభించిన రెండవ ప్రపంచయుద్ధాన్ని వ్యతిరేకిస్తూనే, బ్రిటిషు పాలన నుంచి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం, సంపూర్ణ పోరాటానికి నాయకత్వం వహించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ చొరవ తీసుకోవలసింది. దానికి బదులు 'ప్రజాయుద్ధం' బలపరచడం పేరిట యుద్ధానికి బేషరతుగా మద్దతు నిచ్చింది.

### 14) 'నూతన ప్రజాస్వామిక విప్లవ'మనగానేమి ? మావో వివరణను వివరించి, అది మన దేశానికి అన్వయింపబడిన క్రమాన్ని వివరించండి?

“....యీనాటి చైనాలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవం యిక ఎంత మాత్రమూ పాత సాధారణ తరహాలోనిది కాదు. దానికి కాలం చెల్లిపోయింది. ఇది నూతనమైనది, ప్రత్యేక తరహాకు చెందినది. మనం దీనిని నూతన ప్రజాస్వామిక విప్లవం అని పిలుస్తాం. ఇది చైనాలో లాగానే యితర వలస, అర్ధవలస దేశాలన్నిటిలో కూడా అభివృద్ధి చెందుతోంది. నూతన ప్రజాస్వామిక విప్లవం ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవంలో భాగమే. ఎందుకంటే, అది సామ్రాజ్యవాదాన్ని అనగా అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానాన్ని కృతనిశ్చయంతో వ్యతిరేకిస్తుంది. రాజకీయంగా అది సామ్రాజ్యవాదులు, ద్రోహులు, అభివృద్ధి నిరోధకులపై విప్లవకర వర్గాల సంయుక్త నిరంకుశత్వానికై పాటుపడుతూ, చైనా సమాజం బూర్జువా నియంతృత్వంగా రూపొందటాన్ని వ్యతిరేకిస్తుంది. ఆర్థికంగా ప్రైవేటు పెట్టుబడిదారీ సంస్థలను సర్వసాధారణంగా పరిరక్షిస్తూనే, ధనికరైతు ఆర్థిక వ్యవస్థను నిలిపివుంచుతూనే అది సామ్రాజ్యవాదులకు, దేశద్రోహులకు, అభివృద్ధి నిరోధకులకు చెందిన అన్ని పెద్ద సంస్థలను, పెట్టుబడిని జాతీయం చేయడానికీ, భూస్వాముల పట్టులో వున్న భూమిని రైతాంగంలో పంచిపెట్టడానికి పాటుపడుతుంది. ఆ విధంగా ఈ కొత్త తరహా ప్రజాస్వామిక విప్లవం ఒక వంక పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమంచేస్తూనే యింకొక వంక సోషలిజానికి అవసరమైన పరిస్థితులను ముందుగా తయారు చేసి పెడుతుంది; చైనా విప్లవంలో ప్రస్తుత దశ వలస, అర్ధ వలస, అర్ధ భూస్వామ్య సమాజాన్ని రద్దుచేయడానికి సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికి మధ్యవుండే ఒక పరివర్తన దశ అంటే అది నూతన ప్రజాస్వామిక విప్లవం యొక్క ఒక క్రమం. ఈ క్రమం మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత రష్యన్ అక్టో

బరు విప్లవం తరువాత మాత్రమే ప్రారంభమైంది. చైనాలో అది 1919 మే 4 ఉద్యమంతో ప్రారంభమైంది. నూతన ప్రజాస్వామిక విప్లవం కార్మికవర్గ నాయకత్వాన విశాల ప్రజారాసులచే నడుపబడే సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక ఉద్యమం. చైనా సమాజం యిటువంటి విప్లవంద్వారా మాత్రమే సోషలిజానికి పురోగమించగలదు: వేరొకమార్గం లేదు. నూతన ప్రజాస్వామిక విప్లవం యూరపు, అమెరికాల ప్రజాస్వామిక విప్లవాల కంటే ఎంతో భిన్నమైనది: దాని ఫలితంగా వచ్చేది బూర్జువాజీ నియంతృత్వం కాక కార్మికవర్గ నాయకత్వం క్రింద నడిచే అన్ని విప్లవకర వర్గాల ఐక్య సంఘటన యొక్క నియంతృత్వం.

.... ఇది ఇటు బూర్జువావర్గం యొక్క గాని అటు కార్మికవర్గంయొక్క గాని ఏ ఒక్క వర్గానికో చెందిన నియంతృత్వంకాక కార్మికవర్గ నాయకత్వం క్రింద సమైక్యమయిన ఆయా విప్లవ వర్గాల సంయుక్త నియంతృత్వం."

— మావో

బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఆక్రమించుకొనక పూర్వం మనది ఫ్యూడల్ సమాజం. బ్రిటీష్‌వాళ్ళు ఆక్రమించుకున్నప్పటినుండి 1947 ఆగష్టు 15 వరకు మనది వలస సమాజం. అప్పటినుండి నేటివరకు కొనసాగుచున్నది. అర్థఫ్యూడల్, అర్థవలస సమాజం.

1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్యసంగ్రామం ప్రధానంగా ఫ్యూడల్ వర్గాల నాయకత్వం మూలంగా ఓడిపోగా ఆ తర్వాత మనదేశంలో ప్రజాస్వామిక విప్లవానికి బడాబూర్జువాజీ నాయకత్వం వహించింది. అయితే, రష్యాలో అక్టోబరు విజయం ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల్ని గొప్పగా ఉత్తేజపరచగా అది దోపిడీ వర్గాలను అంతగానూ కలవరపరచింది. ప్రజలు చైతన్యవంతులై ముందుకు వస్తున్న కొద్దీ బూర్జువాజీ నాయకత్వం ప్రజాపోరాటాలకు ద్రోహం చేసి సామ్రాజ్యవాద, ఫ్యూడల్ వర్గాలతో రాజీపడజొచ్చింది. మనదేశంలోకూడా రెండవ ప్రపంచయుద్ధానంతరం ప్రజల్లో వెల్లివిరిసిన ఉత్తేజాన్ని, చైతన్యాన్ని చూసి గంగవెర్రులెత్తిన బడా బూర్జువాజీ వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మన జాతీయ విపవానికి ప్రత్యక్షంగానే ద్రోహం తలపెట్టి, ప్రజావెల్లువను చూసి భీతిల్లిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో రాజీపడి, వారి ఆర్థిక దోపిడీని యథావిధిగా కొనసాగిచ్చే షరతులపై రాజ్యాధికారాన్ని



బూర్జువా ప్రజాస్వామిక హక్కులే లేనట్లయితే, ప్రారంభం నుండి కూడా అక్కడ కార్మికవర్గ పార్టీ ప్రజలను సాయుధ పోరాటానికి ఉత్తేజపరచి సమీకరిస్తుంది. విప్లవానికి ప్రధాన శక్తి అయిన రైతాంగంపై ఆధారపడి, వెనుకబడిన గ్రామీణ ప్రాంతాన్ని ప్రధాన కార్యరంగం చేసుకొని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సాయుధ శక్తులను, స్థావర ప్రాంతాలను (బేస్ ఏరియాలను) నిర్మించి, దీర్ఘకాల ప్రజాయుద్ధ క్రమంలో వాటిని విస్తరించి, నగరాలను చుట్టుముట్టి చివరకు పట్టుకుని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేస్తుంది. ఈ రెండవ తరహా దేశాలలో సాయుధ పోరాటమే ప్రధాన పోరాట రూపం. కాని తదితర ప్రజాపోరాట రూపాలు, ప్రజా సంఘాలు కూడా ఉండక తప్పదు. ఆ ప్రజాపోరాటాలు ప్రజా సంఘాలు సాయుధ పోరాటం బ్రద్దలవడానికి ముందు దానికి సన్నాహకంగా, అటుపిమ్మట దానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహాయపడేవిగానూ వుంటాయి. ప్రపంచాన్నే వూపివేసిన మహత్తర చైనా విప్లవం 1949లో విజయవంతం కావటానికి యీ మార్గంలోనే ముందుకుసాగింది.

## 21) మనదేశంలో కుల సమస్య స్వభావం, అందుకు పరిష్కార మార్గం ఏమిటి ?

మనదేశంలో కుల వ్యవస్థ చాల పురాతనమైనది. ప్రకృతిలోని అన్ని విషయాలలో లాగానే కులవ్యవస్థకు కూడా పుట్టుక, అభివృద్ధి అంతము వుండితీరాలి. సామాజిక అభివృద్ధి క్రమంలో కొన్ని చారిత్రక భౌగోళిక కారణాలవల్ల, ఐరోపాలో కంటె పటుతరమైన పునాదులతో మనదేశంలో గ్రామీణ వ్యవస్థ ఏర్పడింది. ఆ వ్యవస్థ యొక్క అభివృద్ధిక్రమంలో జీవితావసరాల ఉత్పత్తికొరకు ప్రజల మధ్య జరిగిన శ్రమ విభజన వంశపారంపర్యంగా కొనసాగి, క్రమంగా ఒక్కొక్క వృత్తికి చెందిన వారొక్కొక్క కులంగా రూపొందారు. ఫ్యూడలిజం మనదేశంలో చాలా దీర్ఘకాలం కొనసాగి సామాజికాభివృద్ధి స్తంభించిపోగా, కుల వ్యవస్థ ఆ పిమ్మట శాఖలు ఉపశాఖలుగానూ, క్లిష్టతరమైనదిగానూ తయారయింది.

ఫ్యూడల్ ఆర్థిక విధానం సమూలంగా నశించి పెట్టుబడిదారీ ఆర్థిక విధానం అభివృద్ధి చెందే క్రమంలో మానవుల మధ్య శ్రమ విభజనలో కొత్త పద్ధతి ఆరంభ

పై లక్షణాల వలన మన విప్లవకర శక్తులు అత్యంత త్వరితంగా అభివృద్ధి చెందడంగాని, శత్రువును సత్వరమే ఓడించడం కాని సాధ్యం కాదని స్పష్టమవుతున్నది. కనుక, మన విప్లవ యుద్ధం దీర్ఘకాలికంగా వుండటం తప్పనిసరి.

## 19) భారత సమాజంలోని నేటి మౌలిక వైరుధ్యాలు ఏవి? ప్రస్తుత పరిస్థితుల్లో వాటిలో ప్రధాన వైరుధ్యం ఏమిటి ?

1. భూస్వామ్య విధానానికీ, విశాల ప్రజారాసులకూ మధ్య గల వైరుధ్యం:

2. ఒక వైపు సోషల్ సామ్రాజ్యవాదానికీ, సామ్రాజ్యవాదానికీ యింకొక వైపు భారత ప్రజలకు మధ్యగల వైరుధ్యం:

3. పెట్టుబడికీ శ్రమకూ మధ్య గల వైరుధ్యం:

4. పాలకవర్గాలలో వారిలో వారి మధ్య గల వైరుధ్యం.

ఏ సామ్రాజ్యవాద దేశమూ మన దేశాన్ని ప్రత్యక్షంగా పరిపాలించడంగాని లేదా మనపై ప్రత్యక్షంగా దురాక్రమణ చేయడంగాని జరగకుండా వున్న యీ ప్రస్తుత దశలో, పై వైరుధ్యాలలో భూస్వామ్య విధానానికీ విశాల ప్రజారాసులకూ మధ్య గల వైరుధ్యమే ప్రధానమైనది.

## 20) అర్ధ వలస - అర్ధ ఫ్యూడల్ వ్యవస్థలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే ఎందుకు చేపట్టాలి ?

బూర్జువా ప్రజాస్వామిక హక్కులు ఉన్న పెట్టుబడిదారీ దేశం అయితే, కార్మికవర్గ పార్టీ శ్రామికవర్గాన్ని దాని మిత్రులనూ బహిరంగ చట్టబద్ధ పోరాటాల క్రమంలో అంటే పార్లమెంటరీ, ట్రేడ్ యూనియన్ తదితర కార్యకలాపాల ద్వారా తయారుచేసి, విప్లవకర సంక్షోభ సమయంలో సార్వత్రిక సాయుధ తిరుగుబాటుతో మొదట కీలకమైన నగరాలలో అధికారం హస్తగతం చేసుకుని తరువాత దేశమంతటా విస్తరించడానికిగాను వీరిని సిద్ధం చేస్తుంది. అలాకాక, ఆ దేశం ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ఏదో ఒక విదేశీ సామ్రాజ్యవాద శక్తి లేదా కొన్ని శక్తులచే పరిపాలింపబడుతూ ఉండి అర్ధ-భూస్వామ్య వ్యవస్థగా ఉండి అక్కడ



దళులు పుచ్చుకున్నారు. ఆ పర్యవసానమే 1947 ఆగస్టు 15, అధికార మార్పిడి. ఆ విధంగా ప్రజాస్వామిక విప్లవానికి ద్రోహంచేసి సామ్రాజ్యవాదులతో షరికై పాలకులుగా మారిన బడా బూర్జువా, భూస్వామ్యవర్గాలకు సామ్రాజ్యవాద దోపిడిని, ఫ్యూడలిజాన్ని సమూలంగా నిర్మూలించటం ద్వారా ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను పరిపూర్తి చేయటం అసాధ్యమైన పని. అందువల్ల, ప్రపంచమంతటా జరిగినట్టే, మనదేశంలో కూడా ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కావటానికి కార్మికవర్గ నాయకత్వం అనివార్యమని తేలిపోయింది. తదనుగుణంగానే మనదేశంలో. నూరేళ్ళకు పైగా కొనసాగుతున్న బూర్జువా ప్రజాస్వామిక విప్లవం జనతా ప్రజాస్వామిక విప్లవంగా పరిణమించింది.

## 15) నక్సల్బరీ పోరాటంయొక్క ప్రాముఖ్యత యేమిటి? ప్రజాస్వామిక విప్లవానికి రివిజనిస్టు ద్రోహం, ఫలితంగా భారత కమ్యూనిస్టుపార్టీ (మా-లె) అవతరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి?

భారత ప్రజాస్వామిక విప్లవానికి ద్రోహంచేసి సామ్రాజ్య వాదులతో రాజీపడి రెండు దశాబ్దాలకు పైగా భారత ప్రభుత్వాన్ని చేజిక్కించుకొనియున్న దళారీ బూర్జువా భూస్వామ్యవర్గాలయొక్క విచ్చలవిడి దోపిడీ పర్యావసానంగానూ, వారి దుష్టపాలనా విధానాల ఫలితంగానూ, ప్రజానీకంలో అంతులేని అశాంతి ప్రజ్వరిల్లింది. పరాకాష్ఠ చెందిన ఆ అశాంతి ఫలితమే దేశంలో దినదినమూ అనేకచోట్ల జరుగుతున్న ఆందోళనలు, సమ్మెలు, తిరుగుబాట్లు. తుపాకిద్వారా ప్రజావాణిని అణచడానికి ప్రభుత్వం ఎంత దారుణంగా ప్రయత్నిస్తోందో తిరుగుబాటు ధోరణులు అంత విస్తృతంగాను, అంత తీవ్రంగాను వ్యాప్తిచెందక తప్పదు. ఈ వాతావరణంలో బెంగాలులో ఒక మారుమూల దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ, దారుణమైన దోపిడి విధానాలకు గురి అవుతున్న నక్సల్బరీ రైతాంగం సాయుధులై తిరుగుబాటు చేసారు. సామ్రాజ్యవాదులకు తొత్తులుగానున్న దళారీ బూర్జువా భూస్వామ్యవర్గాల చేతుల్లోనుండి రాజ్యాధికారాన్ని కార్మికులు, కర్షకులు, తదితర మధ్యతరగతి ప్రజానీకం హస్తగతం చేసుకోనంతవరకు ఈ దోపిడీ నుండి విముక్తి చెందడం అసాధ్యమనీ తుపాకి గొట్టంద్వారా తప్ప అన్యథా రాజ్యాధికారం హస్తగతంకాదనీ, రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకో

వాలనే లక్ష్యంతో ప్రజాసైన్యాన్ని నిర్మించుకుని దీర్ఘకాల సాయుధ పోరాటంద్వారానే ప్రజాకంటకులైన భూస్వాములు, గుత్త పెట్టుబడిదారుల ప్రభుత్వాన్ని కూలద్రోసి నిజమైన ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించగలమనీ, నక్సల్బరీ రైతాంగం ఎలుగెత్తి చాటింది.

నక్సల్బరీ రైతాంగం ఈ దీర్ఘకాల విముక్తి పోరాటమార్గాన్ని సూటిగా దేశం ముందు ఉంచింది. దేశంలోని దోపిడీవర్గాలన్నీ అల్లకల్లోలం చెందాయి. పెట్టుబడికి కట్టు కథలకూ పుట్టిన విషపుత్రికలయిన పత్రికలన్నీ నక్సల్బరీకి వ్యతిరేకంగా భూనభోంతరాలు దద్దరిల్లేలా గగ్గోలుపెట్టాయి. దానితో నక్సల్బరీ ఒక యావద్భారత సమస్యగా తయారయింది. ఈనాడు నక్సల్బరీ ఒక ప్రాంతానికి పేరుగా మాత్రమే లేదు. భారత దేశపు నలుమూలలా అంటుకుంటున్న రైతాంగ సాయుధ విముక్తి పోరాటానికది మారుపేరు అయింది. నక్సల్బరీలో అంటుకున్న నిప్పురవ్వ మహాదావానలంగా పెంపొందగా దేశం నలువైపులా ఆ జ్వాలలు వ్యాపించాయి.

నక్సల్బరీలో 1967లో ఆరంభమైన రైతాంగ సాయుధ విప్లవం భారత చరిత్రలోనే ఒక పెద్దమలుపు. రివిజనిస్టు నాయకత్వం తెలంగాణా రైతాంగ సాయుధ విప్లవానికి ద్రోహం తలపెట్టిన తర్వాత చైతన్యపూరితంగా నిర్దిష్టమైన లక్ష్యంతో మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానం గైడెన్సులో ఆరంభమై కొనసాగుతున్న సాయుధ రైతాంగ విప్లవానికి నాంది నక్సల్బరీయే.

ఒక వైపున శాంతియుత విప్లవం పేరుతో రివిజనిస్టులు విప్లవ ద్రోహానికి తలపడితే, మరోవైపున సాయుధ విప్లవం లేకుండా జనతా ప్రజాతంత్ర సమాజ స్థాపన సంభవంకాదని మాటలలో ఆమోదిస్తూనే, దేశంలో విప్లవ పరిస్థితి లేదనే పేరుతో ప్రజానీకాన్ని ఎన్నికల రొంపిలోనే ముంచి తేలుస్తూ నయా రివిజనిస్టులు విప్లవ ద్రోహానికి పాల్పడిన పరిస్థితులలో, రివిజనిస్టు నాయకత్వంపై తిరుగుబాటు చేసి పార్టీలో పదునైన సిద్ధాంత పోరాటం జరిగిన ఫలితంగా వచ్చింది కనుక నక్సల్బరీ పోరాటం గతంలోని తెలంగాణా తదితర విప్లవకర పోరాటాలకంటె మెరుగైన పోరాటం.

మార్క్సిజం – లెనినిజం మావో ఆలోచనా విధానం గైడెన్సులో నక్సల్బరీలో ఆరంభమైన రైతాంగ సాయుధ విప్లవం మనదేశంలో ఊడలు దిగి ఉన్న రివిజనిజానికి



అర్ధ వలస, అర్ధ ఫ్యూడల్ దేశం, విస్తారమైన వైశాల్యం గల మనదేశం, పెద్ద పెద్ద పర్వతాలతోనూ దట్టమైన అరణ్యాలతోనూ నిండి వుండి విప్లవ యుద్ధానికి అనువుగా వుంది.

రెండవ లక్షణం : మన దేశం అనేక జాతులకు నిలయంగా ఉండడం, యీ వివిధ జాతులు తమ తమ స్వంత భాషలను అభివృద్ధి చేసుకొని స్వేచ్ఛగా సంపూర్ణంగా వృద్ధి చెందడానికి చేసే ప్రయత్నాలను పాలకవర్గాలు కాలరాచివేస్తుండటము.

మూడవ లక్షణం : ఒక వంక నాగాలు, మిజోలు, కుకీలు, కాశ్మీరీ వంటి వివిధ జాతులకు యింకొక వంక భారత పాలక వర్గాలకూ మధ్య తీవ్రతరమౌతున్న వైరుధ్యం మూలంగా వారిలో అనేకులు విడిపోయే హక్కుతో సహా తమ స్వయం నిర్ణయాధికారాన్ని సాధించుకోవడానికి సాయుధ పోరాటం చేస్తున్నారు. మును ముందుకు సాగుతున్న మన వ్యవసాయ విప్లవానికి రైతాంగం నుండి అంతకంతకు అధికంగా మద్దతు లభిస్తూ వుండటము.

నాలుగవ లక్షణం : సామ్రాజ్యవాదం ప్రపంచ పరివ్యాప్తంగా దెబ్బపై దెబ్బ తింటూ వుండగా, ప్రపంచ సోషలిస్టు విప్లవం విప్లవ యుద్ధం సత్వరంగా అభివృద్ధి చెందడానికనువైన అనుకూల వాతావరణాన్ని మున్నెన్నడు లేనంత గొప్పగా సృష్టిస్తూ ముందుకు సాగుతున్న మహత్తరమైన తరుణంలో మన విప్లవం జరుగుతూ వుండటము.

పై లక్షణాలను బట్టి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద మన విప్లవకర శక్తులు అభివృద్ధి చెంది వారి శత్రువులను ఓడించడం సాధ్యమేనని తేలుతుంది.

అననుకూలతనుండి అనుకూలతకు మార్చుకోవాల్సిన లక్షణాలు :

మొదటి లక్షణం : మన శత్రువు, కేంద్రీకృతమైన పరిపాలనా వ్యవస్థ సుసంపన్నమైన ఆధునిక సైన్యంగల శక్తివంతమైన పెద్ద శత్రువు.

రెండవ లక్షణం : మన కమ్యూనిస్టు పార్టీ, మన విప్లవోద్యమం యిప్పటికి యింకా బలహీనంగా వుండటము.

అదనపు విలువ మొత్తం, తన కుటుంబ శ్రమతో పోల్చిచూస్తే హెచ్చుగా వున్నప్పటికీ తాను, తన కుటుంబము కలిసి భూమిపై కష్టించి పనిచేసేవాడే మార్క్సిస్టు పరిభాషలో ధనిక రైతు కాబట్టి 'దున్నేవానికి భూమి' సూత్ర ప్రకారం అలా కష్టించి పనిచేసే ధనిక రైతులను మినహాయించి అంతకు పైన వున్న ఫ్యూడల్ కాపిటలిస్టు భూస్వాముల భూమి (ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా) స్వాధీనం చేసుకుని దాన్ని భూమిలేని కూలీలకు, దాన్ని బట్టి పేద రైతులకు పంచాలి. అప్పుడే నూటికి 70 మందిగా వున్న వ్యవసాయ కార్మికుల, పేద రైతుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అంటే వారి ఆదాయం పెరుగుతుంది. అప్పుడు వ్యవసాయంలో యంత్రాలు ప్రవేశపెట్టడం ద్వారా కాని, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని పెంపొందజేయడం ద్వారా కాని, ఉత్పత్తిని పెంచగా అలా పెరిగిన ఉత్పత్తిలో తగు శాతం వ్యవసాయ కూలీలకు (వారికి కూడా భూమి లభిస్తుంది కాబట్టి), పేద రైతులకు లభించగలదు. ఆ విధంగా వ్యవసాయంలో విప్లవం జరగకుండా ఉత్పత్తి ఎంతో పెరిగినా, ఆ ఫలితమంతా లేక అందులో ప్రధాన భాగమంతా భూస్వాముల పాలు కాగా దరిద్రులు దరిద్రులుగాను, ధనికులు, మరింత మేటలు వేసిన ధనికులుగానూ మారక తప్పదు.

అందువలన ఆధునిక పద్ధతుల ద్వారా ఉత్పత్తిని పెంచడం, ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టడం, ఫ్యూడల్ దోపిడీ విధానాలను నిర్మూలించడం, వగైరా విషయాలన్నీ వ్యవసాయ విప్లవంలో భాగాలే అయినా, 'దున్నేవానికి భూమి' సూత్రం ఆధారంగా భూస్వాములనుండి స్వాధీనపరుచుకున్న భూమి వ్యవసాయ కార్మికునికీ, పేద రైతాంగానికి పంచడం ఆ విప్లవం మొత్తంలో కీలకమైన అంశం.

**18) భారతదేశంలో విప్లవ యుద్ధానికి ముఖ్యమైన స్వాభావిక లక్షణాలు ఏవి? వాటిలో విప్లవానికి అనుకూల లక్షణాలు ఏవి? అననుకూలత నుండి అనుకూలతగా మార్చుకోవాల్సి వున్న లక్షణాలు ఏవి?**

**అనుకూలమైన లక్షణాలు :**

మొదటి లక్షణం : మనది ఆర్థిక, రాజకీయ అభివృద్ధి అసమానంగా వున్న



గొడ్డలిపెట్టు. దానితోనే రివిజనిజానికి పునాదులు కదలబారాయి. ఒకవైపు రివిజనిస్టు నయా రివిజనిస్టులూ, మరొకవైపు దళారీబూర్జువా భూస్వామ్య వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వమూ కలిసి రైతాంగ సాయుధ విప్లవాన్ని రక్తపు చేరుల్లో ముంచి అణచివేయడానికీ, దానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు విప్లవకారులను ప్రజలనుండి వేరుచేసి దెబ్బకొట్టటానికీ తమ శక్తియుక్తుల నన్నిటినీ ప్రయోగించి రంగంలో కురికాయి.

కానీ రివిజనిస్టు నాయకత్వంపై తిరుగుబాటు చేసిన కమ్యూనిస్టు విప్లవకారులు కామ్రేడ్ చారుమజుందార్ ఆధ్వర్యంలో వీర నక్సల్బరీ పోరాటాన్ని అవిచ్ఛిన్నంగా కొనసాగించి దానిని యింకా ఉన్నతదశకు తీసుకుపోవడానికై, అఖిల భారత విప్లవకారుల సమన్వయ కమిటీని యేర్పరిచారు. మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానం గైడెన్సులో నిర్దిష్టమైన కార్యక్రమంతోనూ, విప్లవకర పని పద్ధతులతోనూ పార్టీని నిర్మించడానికవసరమైన సైద్ధాంతిక సన్నాహాలను ఆ సమన్వయ కమిటీ చేసింది. ఆ కమిటీ ఆధ్వర్యం క్రిందనే రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలో పలు ప్రాంతాలకు విస్తరించింది. రైతాంగ సాయుధ పోరాటంలో రాటుదేలిన కమ్యూనిస్టు విప్లవకారులతో భారతదేశంలో కొనసాగుతున్న సామాజిక విప్లవానికి మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానాన్ని అన్వయించి వ్యూహం, ఎత్తుగడలను రూపొందించడంలోనూ, దశాబ్దాలుగా ఊడలు దిగి ఉన్న రివిజనిజాన్ని చావు దెబ్బ కొట్టడంలోనూ ఆనాటి విప్లవకారులందరి అపార విశ్వాసాన్ని చూరగొన్న భారత విప్లవనేత కామ్రేడ్ చారుమజుందార్ ఆధ్వర్యం క్రింద 1969 ఏప్రిల్ 22 లెనిన్ శత జయంతి దినాన కమ్యూనిస్టు పార్టీ (మా. లె) నిర్మాణమైంది. దాదాపు అఖిల భారత సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఉన్నవారందరూ కమ్యూనిస్టు పార్టీ (మా. లె)లో సంఘటితమైనారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో, నక్సల్బరీ పోరాటాన్ని సమర్థిస్తూనే సమన్వయ కమిటీ వెలుపల వుండిపోయిన కమ్యూనిస్టు విప్లవకారులు, ఒక చిన్న సెక్షను మినహా, అందరూ పార్టీలో చేరారు. అందువల్ల 1967 నుండి కమ్యూనిస్టు పార్టీ (మా. లె) నాయకత్వం క్రింద భారత రైతాంగ విప్లవం కొనసాగుతోంది.

**16) నేటి భారత సామాజిక వ్యవస్థను అర్థవలస - అర్థ భూస్వామ్య వ్యవస్థగా పిలుస్తున్నాం. ఎందుచేత?**

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మన దేశం కొట్టుమిట్టాడుతుంది. ధరలు విపరీతంగా పెరిగిపోవడానికీ, ఉత్పత్తి నానాటికీ క్షీణించిపోవడానికీ, నిరుద్యోగం దిన దినం పెరిగిపోవడానికి ఈ వ్యవస్థే అంటే ఈ ప్రభుత్వం అవలంబించే విధానాలే కారణం. మన దేశంలో కొనసాగుతున్న ఈనాటి సామాజిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించి దాని స్థానే నూతన సామాజిక వ్యవస్థను నిర్మించకుండా పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలలో యే ఒక్కటీ పరిష్కారం కాదు. నిరుద్యోగం పోవాలన్నా, ధరలు అదుపులో పెట్టగలగాలన్నా ఈ దేశం పారిశ్రామికం కావాలి. భూస్వామ్య విధానం నశించి దున్నేవాడికి భూమి చెందే విధానం అమలుకి రావాలి. వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టి ఉత్పత్తి నెక్కువ చేయడం ద్వారా రైతుల కొనుగోలు శక్తిని పెంచాలి. అయితే దేశం పారిశ్రామికం కావడానికి ఒకప్పుడు బ్రిటిషు ప్రభుత్వం అడ్డంకి అయితే ఇప్పుడు (1947 అధికార మార్పిడి అనంతరం) కోట్లాది రూపాయలు అప్పుపెట్టి మన దేశాన్ని తాకట్టు పెట్టుకోవడం ద్వారా, అమెరికన్ సామ్రాజ్యవాదులు, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదులు అడ్డంకిగా వున్నారు. మన దేశం యొక్క పారిశ్రామిక ఉత్పత్తి విధానాలు పై సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలకు అనుగుణ్యంగా మాత్రమే రూపొందుతున్నాయి. అందుకు సాధనంగా దేశంలో అమెరికన్, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదులకు అమ్ముడుబోయిన దళారీ బూర్జువావర్గం పనిచేస్తోంది. పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం అలాంటి దళారీ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించేదే. 1947 అధికార మార్పిడి మూలంగా అధికారాన్ని చేపట్టిన ఈ వర్గం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా అటు అమెరికన్, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదులకు ఏజంటుగా తయారుకావడమేగాక ఇటు దేశంలో భూస్వామ్య విధానాన్ని సంరక్షించే షరతుకు లోబడి భూస్వాములతోనూ రాజీపడింది. అందుచేతనే నేటి సామాజిక వ్యవస్థను అర్ధవలస (సామ్రాజ్యవాద కనుసన్నలలో మాత్రమే మన ఆర్థిక విధానాలు రూపొందుతుండడం వల్ల) అర్ధ భూస్వామ్య (గ్రామ సీమలలో యిప్పటికీ భూస్వామ్య విధానమే ప్రబలంగా వుండడం వల్ల) వ్యవస్థగానూ, ఈ వ్యవస్థను నిర్వహిస్తున్న ప్రభుత్వాన్ని దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రభుత్వంగానూ పిలుస్తున్నాం.

మనదేశ ఆర్థిక విధానమంతా ఒకప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదుల



నుండీ, ఇప్పుడు సోవియట్ సామ్రాజ్యవాదులనుండీ తెచ్చిన అప్పులతో రూపొందించబడిందే. వారి చెప్పుచేతలలో వారి అభీష్టాలకు అనుగుణంగా, ప్రపంచ మార్కెట్టులో వారి గుత్తాధిపత్యం కొనసాగడానికి తోడ్పడేలా రూపొందించబడిందే. మన దేశంలో కొన్ని పరిశ్రమలు అభివృద్ధి చెందినప్పటికీ మనదేశం ప్రధానంగా వ్యవసాయక దేశంగానే వుండిపోయింది. ఇప్పటికీ నూటికి 80 మంది ప్రజలు గ్రామ ప్రాంతాలలోనే నివసిస్తున్నారనీ, నూటికి 0 మందికి పైగా ఇప్పటికీ వ్యవసాయం మీదనే జీవిస్తున్నారనీ గమనిస్తే ఇది ఈనాటికి వ్యవసాయక దేశంగా మిగిలి వుందని చెప్పవచ్చును. వ్యవసాయం ఈనాటికి ఫ్యూడల్ పురాతన నాటు ఉత్పత్తి సాధనాలపైననే ఆధారపడి వుంది. గ్రామీణ పీడిత ప్రజానీకాన్ని దోచుకోవడంలో వలస దేశంగా వున్నప్పుడు ఏ ఫ్యూడల్ విధానాలు అమలు జరిగేవో ఆ పద్ధతులన్నీ ఇప్పుడూ కొనసాగుతూనే వున్నాయి. అవే మామూళ్ళు, మేరలు, పిచ్చికుంచాల కొలతలు, నాగులు, విపరీతమైన వడ్డీ పద్ధతి రకరకాల పేర్లతో కొనసాగుతుండే వెట్టి చాకిరీ మొదలైనవన్నీ ఆ విధంగానే అమలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో వ్యవసాయంలో పెట్టుబడివారీ సంబంధాలు అభివృద్ధి అయినా దేశ వ్యాపితంగా చూసినప్పుడు ఫ్యూడల్ వుత్పత్తి విధానము, ఫ్యూడల్ దోపిడీ విధానాలే ప్రధానంగా సాగుతున్నాయి.

## 17) వ్యవసాయ విప్లవమనగానేమి?

గ్రామీణ జనాభాలో నూటికి 70 మందిలో దిన దినం పెరుగుతున్న దారిద్ర్యం మొత్తం సమాజాభివృద్ధికే ఈనాడు పెద్ద పుదిబంధకం. వారి ఆదాయాన్ని పెంచడం ఎలా అన్నదే ప్రధాన సమస్య. ఈ సమస్యను పరిష్కరించకుండా సమాజం సోషలిజం సంగతి అటుంచి ప్రజాస్వామ్యం వైపు కూడా ఒక అడుగు సైతం ముందుకు వేయలేదు. అందుకు భూ సంబంధాలలో మార్పు తీసుకరావడం తప్ప మరో మార్గం లేదు. అదే వ్యవసాయ విప్లవం యొక్క లక్ష్యం. అందుకే ప్రజాస్వామిక విప్లవానికి వ్యవసాయ విప్లవం బండికి యిరుసులాంటిది.

వ్యవసాయ విప్లవంలో ఫ్యూడల్ భూస్వామ్యాన్ని, ఫ్యూడల్ దోపిడీని సమూలంగా నిర్మూలించడం ప్రధాన కర్తవ్యం. ఫ్యూడల్ దోపిడీని, భూస్వామ్యాన్ని నిర్మూలించడానికి మరో పేరే 'దున్నేవానికే భూమి' వినాదం ఆధారంగా భూమి తిరిగి పంచడం. వ్యవసాయం నుండి వచ్చే అదాయంతో ఇతరుల శ్రమశక్తి నుండి కాజేసే

ఐక్య సంఘటన మాత్రమే విప్లవకరమైనది. ఆ కార్యక్రమానికి అడ్డంకిగా వున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మూలించడానికి జరిపే సాయుధ పోరాటం తీవ్రతరం చేసే క్రమంలోనే అలాంటి విప్లవకర ఐక్య సంఘటనకు పునాదులు బలపడతాయి. అలాంటి విప్లవకర ఐక్య సంఘటనను ఏర్పరచి పోరాటాన్ని కొనసాగించడం ద్వారానే బడా బూర్జువా బడా భూస్వామ్య వర్గాల ప్రభుత్వాన్ని కూలద్రోసి దాని స్థానే కార్మికవర్గ నాయకత్వం క్రింద కార్మిక, కర్షక సమైక్యతను పునాదిగా చేసుకొని ఏర్పడే ప్రజల ఐక్యసంఘటనా ప్రభుత్వాన్ని నిర్మించగలం. ఆ విధంగా మాత్రమే ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా మనదేశంలో జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయగలం.

## చదవాల్సిన పుస్తకాలు

1. వ్యవసాయ విప్లవం
2. ఎత్తుగడల పంథా
3. భారత ఆర్థిక వ్యవస్థ - అర్థవలస - అర్థభూస్వామ్య విధానం. (రెండు వ్యాసాలు)
4. భారత ప్రజాస్వామిక విప్లవము - జాతుల సమస్య
5. మావో రచనలు II వ వాల్యూమ్‌లో
   1. చైనా విప్లవము - చైనా కమ్యూనిస్టు పార్టీ (Page 379 నుండి 417 వరకు)
   2. నూతన ప్రజాస్వామికం Page 423 నుండి 482 వరకు)
6. 'కార్మికపథం' పత్రిక మధ్య పేజీ వ్యాసాలు (జనవరి '83 సంచికనించి మే '84 సంచిక వరకు)
7. నేటి భారతదేశం - రజనీ పామీదత్తు
8. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం - (1857-59)

-మార్క్స్-ఏంగిల్స్- ప్రగతి ప్రచురణాలయం
మాస్కో



ఉద్యమానికి అంకురమైంది. కాంగ్రెసుకు నాయకత్వం వహిస్తున్న బూర్జువావర్గం విభిన్న జాతులకు చెందిన ప్రజానీకాన్ని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమీకరించడంలో నూతనంగా అభివృద్ధి చెందుతున్న జాతుల చైతన్యానికి అనుగుణంగా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని ప్రాతిపదికగా అంగీకరించింది. ఆ ప్రాతిపదిక పైననే అన్ని జాతుల్ని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అది సమీకరించగలిగింది. కాంగ్రెసు నిర్మాణం కూడ అదే ప్రాతిపదికపై జరిగింది. 1947లో ప్రజాస్వామిక విప్లవానికి ద్రోహంచేసి, భారత బడా బూర్జువావర్గం (కాంప్రడార్ బూర్జువాజీ) సామ్రాజ్యవాదంతో మిలాఖత్ కావడం ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొన్న నాటికి జాతుల సమస్యకు సంబంధించినంతవరకు ఉన్న పరిస్థితి ఇది.

రష్యాలో, ఆస్ట్రో హంగరీల మాదిరిగా ఏదో ఒక అభివృద్ధి చెందిన జాతి మిగిలిన జాతులన్నింటిని సమైక్యంచేయడం ఇక్కడ జరగలేదు. బ్రిటీషు సామ్రాజ్యవాదులనుండి ఏదో ఒక జాతికి చెందిన బూర్జువా వర్గానికి అధికారం దఖలు కావడం గాక దేశంలో ఉన్న కాంప్రడార్ బూర్జువాజీ, బడా భూస్వాములు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. వారి ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రాలు కేవలం పాలక విభాగాలుగానే ఉండి ఆర్థిక, రాజకీయ అధికారం అంతా కేంద్ర ప్రభుత్వం చేతిలోనే కేంద్రీకృతం కావడం అవసరం. అందువల్ల "భారతజాతి", "భారతీయ సంస్కృతి", "అఖండ భారతం", భారతజాతి అవిభాజ్యమైనది మొదలగు నినాదాలలో నూతనంగా అభివృద్ధి చెందుతున్న జాతుల అభివృద్ధికి ఈ దళారీ బూర్జువా బడా భూస్వాముల చేతుల్లో ఉన్న కేంద్రప్రభుత్వం అడ్డంకిగా తయారైంది. అందువల్లనే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటకాలంలో భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని ఆమోదించిన కాంగ్రెసే, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో అందుకు వ్యతిరేకించ సాగింది. ఎంతో రక్తబలిదానం జరిగిన ఫలితంగాగాని చివరకు భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడలేదు.

అభివృద్ధి చెందుతున్న జాతుల సమస్య పరిష్కారానికి భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం ఆరంభమే గాని తుది మాత్రం కాదు. తమ భవిష్యత్తును తాము రూపొందించుకొనేందుకు వీలుగా సర్వసత్తాక ప్రభుత్వాలుగా ఆయా జాతులు రూపొందడమే అందుకు తుది పరిష్కారం. అవి ఒకే భారత సమాఖ్యలో కలిసి ఉంటాయా అనేది

ప్రత్యేక విషయం. ఆ విషయాన్ని తమ శ్రేయస్సు దృష్ట్యా స్వచ్ఛందంగా అప్పుడా ప్రభుత్వాలు నిర్ణయించుకుంటాయి. అలాంటి స్థితి ఏర్పడేటంతవరకు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకొని ఉన్న కాంప్రడార్ బూర్జువాజీకి, అభివృద్ధి చెందుతున్న వివిధ జాతులకుచెందిన బూర్జువా, భూస్వామ్య వర్గాలకు మధ్య వైరుధ్యం ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంటుంది. అది ఒకప్పుడు నిర్బంధ హిందీ వ్యతిరేకోద్యమంగా రూపొందవచ్చు. వెనుకబడ్డ ప్రాంతాల్ని కేంద్రం చిన్నచూపు చూస్తోందనే రూపంలో బహిర్గతం కావచ్చు. ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్ రూపొందవచ్చు. కేంద్రాన్ని కేవలం దేశరక్షణ, కమ్యూనికేషన్లు మొదలైన కొన్ని అంశాలకు మాత్రమే పరిమితం చేసి ఆయా జాతులు ఆర్థికంగానూ, సాంస్కృతికంగానూ అభివృద్ధి చెందడానికి వీలుగా రాష్ట్రాల అధికారాన్ని విస్తృతంగా పెంచాలనే రూపం తీసుకోవచ్చు. ఏ రూపం తీసుకొన్నా పైవన్నీ పాక్షిక పరిష్కారాలే. సర్వసత్తాధికారం గల స్వతంత్ర జాతుల ప్రభుత్వాలేర్పడేవరకు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంప్రడార్ బూర్జువాజీకి, ఆయా జాతులలోనున్న పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గాలకు మధ్య వైరుధ్యం విభిన్న రూపాల్లో కొనసాగుతూనే వుంటుంది. అందుకే ఈ సమస్యకు పరిష్కారం విడిపోయే హక్కుతో సహా జాతులన్నింటికీ స్వయంనిర్ణయ సూత్రాన్ని అమలు చేయడం. ఈనాటి బడాబూర్జువా భూస్వామ్యవర్గాల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయా జాతులకు చెందిన పీడిత ప్రజానీకాన్ని సమైక్యం చేయగలిగింది ఆ సూత్రం ఒక్కటే.

విభిన్న జాతులకు నిలయంగా వున్న ఏ వెనుకబడిన దేశంలో నయినప్పటికీ, భూస్వామ్య విధానానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగేనూతన ప్రజాస్వామిక విప్లవంలో జాతుల సమస్య విడదీయరాని భాగం. వివిధ జాతులు తమ అభివృద్ధికొరకు చేసే పోరాటాలూ, భూస్వామ్య సామ్రాజ్యవాద దోపిడీకి దేశవ్యాపితంగా సమూలంగా నిర్మూలించటానికి జరిగే పోరాటాలు అవిభాజ్యమైనవి. ఒకే లక్ష్యానికి సంబంధించిన వేరు వేరు అంశాలు. ఒకే ప్రజాతంత్ర విప్లవంలో ఒకదాని అభివృద్ధికి మరొకటి తోడ్పడుతూ కొనసాగుతోన్న రెండు అంతర్వాహినులు.

ఈనాడు భారతదేశంలో అంటే సామ్రాజ్యవాదం మొత్తంగా నాశనంకానున్న యుగంలో సోషలిజం ప్రపంచవ్యాపితంగా విజయం పొందుతున్న యుగంలో కార్మిక



3. సామ్రాజ్యవాదుల పెట్టుబడినంతటిని విప్లవ ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలి. విదేశీ రుణాన్ని రద్దు చేయాలి.
4. దేశంలోని కీలక పరిశ్రమలను, గుత్త పెట్టుబడిదారుల ఆధీనంలోని పరిశ్రమలను విప్లవ ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలి.
5. దేశాన్ని బలమైన పారిశ్రామిక దేశంగా రూపొందించాలి.
6. బ్యాంకులన్నింటినీ ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలి.
7. దున్నేవానికే భూమి ప్రాతిపదికపై, భూస్వామ్య విధానాన్ని నిర్మూలించి, వ్యవసాయ విప్లవాన్ని కొనసాగించాలి.
8. ఆధునిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చేసిన సాంకేతిక జ్ఞానమంతటినీ వినియోగించుకొని వ్యవసాయాన్ని పారిశ్రామికం చేయాలి.
9. పెరుగుతున్న జనాభారీత్యా వ్యవసాయోత్పత్తిని గరిష్ట ప్రమాణానికి పెంచటానికి వీలుగా, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం లక్ష్యంగా సహకార వ్యవసాయ పద్ధతులు పెంచాలి.
10. కార్మికవర్గ నాయకత్వం క్రింద, కార్మిక కర్షక సమైక్యతా పునాదిపై, సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్యూడల్ వ్యతిరేక శక్తులన్నిటిని నియంతృత్వ రూపంగా, అన్ని జాతులూ స్వచ్ఛందంగా యూనియన్‌లో చేరడం ద్వారా భారత జనతా ప్రజాతంత్ర రిపబ్లిక్ యేర్పడాలి.
11. ప్రతి జాతికీ, విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికారం వుంటుంది.
12. ప్రతి అల్పసంఖ్యాక వర్గానికి తమ భాష, సంస్కృతి వగైరాలను పెంపొందించుకోడానికి సర్వహక్కులు వుంటాయి. అవసరమని భావించిన చోట్ల స్వయం పరిపాలక ప్రాంతాలను (అటానమస్ రీజియన్స్) యేర్పరచుకునే హక్కు మైనారిటీ జాతులకు వుంటుంది.
13. వివిధ జాతుల హక్కులను కాపాడటానికై జాతీయ ప్రజా కాంగ్రెస్‌తో పాటుగా అన్ని జాతులకు సమాన ప్రాతినిధ్యం గల జాతుల సభ ప్రత్యేకంగా వుంటుంది.
14. ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకొంటుంది.

పై కార్యక్రమం ప్రాతిపదికగా కార్మికవర్గ నాయకత్వం క్రింద ఏర్పడే

జనతా ప్రజాస్వామిక ఐక్యసంఘటన, కార్మిక, కర్షక తదితర సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్యూడల్ వ్యతిరేక శక్తులకు చెందిన రాజకీయ పార్టీల ఐక్యసంఘటనగా (పై నుండి ఏర్పడే సంఘటనగా) రూపొందటానికి ప్రస్తుతం మన దేశంలో అవకాశాలు లేవు. కార్మిక, కర్షక తదితర సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక వర్గాలకు చెందిన జనం కొంతమంది బూర్జువా పార్టీల ప్రభావంలోనూ మరికొంతమంది రివిజనిస్టు పార్టీల ప్రభావంలోనూ మరికొంతమంది మావో ఆలోచనకు చెందిన విప్లవశక్తుల ప్రభావంలో వున్న మాట నిజం. అలాంటి స్థితిలో, రాను రాను సోషల్ ఫాసిస్టులుగా తమ్ము తాము రుజువు చేసుకుంటున్న రివిజనిస్టు పార్టీల తదితర బూర్జువా పార్టీల విషకౌగిలి నుండి పీడిత ప్రజలను బయటికి తీసికొని రావటానికి ఐక్యసంఘటన ఒక అనువయిన సాధనంగా వుండాలంటే ఆయా పార్టీలతో కూడిన దేశవ్యాపిత ఐక్యసంఘటన వల్ల ఉపయోగం లేదు. అందువల్ల క్రింది నుండి అంటే, గ్రామ స్థాయిలో, పట్టణ స్థాయిలో, ఫ్యాక్టరీ స్థాయిలో యే ట్రేడ్‌కు ఆ ట్రేడ్‌లో, సాధ్యమైన రూపాలన్నిటి ద్వారానూ ప్రయత్నించి కార్మికులందరినీ సమైక్యపరచడం, రైతాంగాన్నంతటినీ పేదరైతు వ్యవసాయ కూలీలపైన పేద రైతులపైన ఆధారపడి వూతంగా (లీవరు) చేసుకుని భూస్వాములకు వ్యతిరేకంగా సంఘటితపరచడం, అలానే విద్యార్థులను - రివిజనిస్టు పార్టీల ప్రభావంలో వున్నవారితో సహా - తమ డిమాండ్లపై సంఘటితపరచడం, మొదలైన పద్ధతులలో క్రిందినుండి ఐక్యసంఘటన నిర్మించడానికి పూనుకోవాలి.

క్రింది నుంచి ఐక్యసంఘటనను నిర్మించే క్రమంలో, యీ దేశంలోని పార్లమెంటరీ ప్రజాస్వామ్య బూటకాన్ని మనం పట్టు విడవకుండా ఎండగడుతూ, ప్రస్తుతం వున్న రాజ్యాంగ యంత్రాన్ని నిర్మూలించాల్సిన అవసరం గురించి ఎల్లప్పుడూ ప్రచారం చేస్తూ వుండాలి.

## 27) నూతన ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమాన్ని వివరించండి ?

1. బడా బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రభుత్వాన్ని నిర్మూలించి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయాలి.
2. సామ్రాజ్యవాద దోపిడిని, ఫ్యూడల్ దోపిడిని సమూలంగా నిర్మూలించాలి. అందుకొరకు-



వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవంతో పాటు జాతుల సమస్య కూడ కొనసాగుతోంది. ప్రజాస్వామిక విప్లవంతో పెనవేసికొని వుండే జాతుల సమస్య రష్యాలోకంటే భిన్నమైన పరిస్థితుల్లో ఇక్కడ రూపొందుతోంది. అయితే ఇచ్చట జాతుల సమస్య యూరపులో పరిష్కారమైనట్లు బూర్జువా పరిధిలోకూడ పరిష్కారం కాదు. అందుకు కారణం ఇచ్చట జరుగుతున్న ప్రజాస్వామిక విప్లవంలో బూర్జువావర్గం నాయకత్వపాత్రను కోల్పోవడమే. ఒక్క భారతదేశంలోనే కాదు రష్యా విప్లవం పూర్తిఅయిన తర్వాత వెనుకబడిన దేశాలన్నిటాకూడ ప్రజాస్వామిక విప్లవాలకు నాయకత్వం వహించే పాత్రను బూర్జువా వర్గం కోల్పోయింది. అలాంటి విప్లవాలన్నీ ఈనాడు కార్మికవర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాలుగానే కొనసాగుతున్నాయి.

## 23) భారత సమాజంలోని వివిధ వర్గాలను పేర్కొని, అవి నూతన ప్రజాస్వామిక విప్లవంలో నిర్వర్తించగలిగే పాత్రను వివరింపుము?

### 1. భారత కార్మికవర్గం :

సంఖ్యరీత్యా చాలా చిన్నదే అయినప్పటికీ, భారత ప్రజాస్వామిక విప్లవంలో అది మౌలికమైన చోదకశక్తి. దాని నాయకత్వం లేనిదే భారత ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కాజాలదు.

అత్యంత పురోభివృద్ధి చెందిన ఆర్థిక విధానంతో భాగమై వుండటం, నిర్మాణయుతమైన క్రమశిక్షణ కలిగి వుండటం, స్వంత ఉత్పత్తి సాధనాలేవి లేకపోవడం మొదలైన ప్రధాన గుణాలన్నీ ప్రపంచంలో ప్రతి చోట కార్మికవర్గానికి వున్నట్లే భారత కార్మికవర్గానికి కూడా వున్నాయి. అయితే, అనేక దశాబ్దాలుగా రివిజనిస్టు, పాలకవర్గ ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాల ఆర్థికవాదంలో కూరుకుపోయి వుండటం: కుల, మత, ప్రాంతీయ చీలికలతో పాటు, అనేక వర్గ సంకర ట్రేడ్ యూనియన్ల క్రింద కార్మికవర్గం చీలిపోయి వుండటం ఈనాటి భారత కార్మిక వర్గ బలహీనతలు. నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల లక్ష్యంతో వీటిని అధిగమించి రైతాంగ విప్లవంలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పాల్గొనడమే

గాక ఆ విప్లవానికి దాని అగ్రశ్రేణి అయిన కమ్యూనిస్టు పార్టీ ద్వారా నాయకత్వం వహించాలి.

భారతదేశపు మొత్తం జనాభాలో సుమారు 80 శాతంగా వున్న రైతాంగం, నేడు మన దేశపు ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రధాన శక్తి. రైతాంగంలో ఒక విశిష్టమైన విభజన – సమీకరణ జరిగింది, యింకా జరుగుతుంది.

## 2. ధనిక రైతులు :

వీరు గ్రామీణ జనాభాలో 5 లేదా 6 శాతం వుంటారు. వీరు గ్రామీణ బూర్జువాలు. వీరిలో చాలామంది వడ్డీ వ్యాపారం చేస్తారు. వ్యవసాయ కూలీలను, జీతగాళ్ళను నిర్దాక్షిణ్యంగా దోచుకుంటారు. కాని సర్వసాధారణంగా తామూ కూడా శ్రమ చేస్తారు. ఈ దృష్ట్యా వీరు కూడా రైతాంగంలో భాగమే. సర్వసాధారణంగా చెప్పాలంటే రైతాంగం యొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి వీరు ఎంతో కొంత సహాయపడి, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగే వ్యవసాయ విప్లవంలో తటస్థంగా వుండిపోవచ్చు. కనుక విప్లవానికి వీరు ఊగిసలాడే మిత్రులు.

## 3. మధ్యతరగతి రైతులు :

వీరు ఆర్థికంగా స్వయంపోషకంగా వుంటారు. సాధారణంగా యితరులను దోపిడీ చేయరు. కాని, సామ్రాజ్యవాదులు, భూస్వాములు, బూర్జువాల చేత దోచుకోబడుతూ వుంటారు. కనుక మధ్యతరగతి రైతాంగం యావత్తు కార్మికవర్గానికి నమ్మదగిన మిత్రుడిగా వుండగలదు. విప్లవంలో ఒక ముఖ్యమైన చోదకశక్తి.

## 4. పేదరైతులు, భూమిలేని రైతాంగం :

గ్రామీణ జనాభాలో వీరు 70 శాతం వుంటారు. వీరు గ్రామీణ ప్రాంతపు అర్థ-శ్రామికులు; విశాల రైతాంగ ప్రజానీకం. వీరు భారత విప్లవంలో అతి పెద్ద చోదక శక్తి.

"అసలే భూమి లేకుండా, లేదా చాలీచాలని భూమి కలిగివుండే వీరు విశాల రైతాంగ ప్రజానీకం, గ్రామీణ ప్రాంతపు అర్థ శ్రామికులు...కార్మికవర్గానికి



ప్రధాన దాడియొక్క దిశ : అన్ని రకాల రివిజనిస్టులను సోషలిజం ముసుగులో వుంటూ వ్యక్తులుగా వుండే నాయకులనూ ప్రజల నుండి వేరుచేసి, రైతాంగాన్ని తమవైపు త్రిప్పుకోవడానికి, కార్మికవర్గాన్ని చీలదీయడానికి తద్వారా విప్లవాన్ని ముంచేసి బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాలను నెరవేర్చడానికి పాటుపడే ఆ. రివిజనిస్టులు, తదితర వ్యక్తుల ప్రయత్నాలను దెబ్బతీయడం.

బలగాల మోహరింపు పథకం : రైతులతో కార్మికుల సమైక్యత, బడా బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రతిఘటనను బలప్రయోగంతో అణచివేసి, పట్టణాలలోని జాతీయ బూర్జువా వర్గంలోనూ గ్రామాలలోని ధనిక రైతులలోను వూగిసలాడే సెక్షన్ల అస్థిరత్వాన్ని నిర్వీర్యం చేయడానికిగాను, రైతాంగంతో సమైక్యత నెలకొల్పుకొని కార్మికవర్గం జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్తి చేయాలి.

## 25) 'ప్రజాపంథా' యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?

కామ్రేడ్ మావో చైనా విప్లవంలో మూడు అత్యద్భుతమయిన ఆయుధాలు వున్నాయన్నారు. అవి : 1. కమ్యూనిస్టు పార్టీ, 2. ఐక్యసంఘటన, 3. ప్రజా సైన్యం. ఆ విప్లవానుభవాన్ని చూస్తే చైనా పార్టీకి కామ్రేడ్ మావో పదే పదే హెచ్చరిస్తూ వచ్చిన ప్రజా పంథా కూడా పై ఆయుధాలతో పాటు చాలా ప్రాముఖ్యత గలది. ప్రజా పంథా వూతంతో ప్రయోగించబడినప్పుడే ఆ ఆయుధాలు తమ సంపూర్ణ శక్తిని వినియోగంలోకి తేగల్గుతాయి. ప్రజా పంథా అవలంబించనప్పుడు పై ఆయుధాలు ఎంత గొప్పవయినా వాటి శక్తి పరిమిత స్థాయికి కుదించబడక తప్పదు.

"ప్రజలే నిజమైన ఉక్కుకోట, నిజమైన వీరులు, వారు తమ్ము తాము విముక్తి చేసుకుంటారు" అనేది మార్క్సిజంలో ప్రాథమిక సూత్రం. ప్రజా పంథా కంతటికీ ఆ సూత్రమే ప్రాణం. ఆచరణలో ఆ సూత్రాన్ని మరచిపోతే విప్లవాన్ని నిర్వహించవలసిన కమ్యూనిస్టు పార్టీ ఆచరణలో బూర్జువా మితవాద అవకాశవాదానికో, లేక అతివాద దుస్సాహసిక వాదానికో బలికాక తప్పదు.

## 26) నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఐక్యసంఘటన యొక్క స్వరూప స్వభావాలేమిటి ?

**9. బడా బూర్జువావర్గం :**

ప్రధానంగా సామ్రాజ్యవాదులతో షరీకై, సామ్రాజ్యవాదుల ప్రయోజనాల లోనే తమ ప్రయోజనాలు సహితం యిమిడివున్న ఈ దళారీ స్వభావం కల్గిన ఈ వర్గాన్ని బడా బూర్జువా వర్గం అంటాము. గ్రామీణ ప్రాంతంలోని ఫ్యూడల్ శక్తులతో అది అసంఖ్యాకమైన బంధనాలతో సన్నిహితంగానూ ముడిపడివుండటం వలన అది నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఒక లక్ష్యంగా (టార్గెట్) వుంటుంది.

## 24) నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యూహాన్ని వివరించండి ?

ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయడంలో భాగంగా మన దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నింటినీ సమీకరించి, సామ్రాజ్యవాదులతో షరీకైన బడా బూర్జువా భూస్వామ్యవర్గాల ప్రభుత్వాన్ని నిర్మూలించి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయడం మన తక్షణ కర్తవ్యం.

అందుకొరకు మనం కొనసాగించాల్సిన నూతన ప్రజాస్వామిక విప్లవానికి:

లక్ష్యం : మన దేశంలోని బడా బూర్జువా - బడా భూస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మూలించి, సామ్రాజ్యవాదాన్ని, ఫ్యూడలిజాన్ని సంపూర్ణంగా తుడిచిపెట్టడం.

విప్లవంలో నాయకత్వశక్తి : పారిశ్రామిక కార్మికవర్గం.

అత్యంత సన్నిహిత మిత్రులు : వ్యవసాయ కార్మికులు, పేద - మధ్య తరగతి రైతులు, పట్టణ పెటీ బూర్జువాజీలో క్రింది వర్గం.

ఊగిసలాడే మిత్రులు : పట్టణాలలో జాతీయ బూర్జువా వర్గం, గ్రామాలలో ధనిక రైతులు, పట్టణ పెటీ బూర్జువాజీలో పై వర్గం.

జాతీయ బూర్జువా వర్గంలోని మితవాద పక్షం మనకు శత్రువులుగా తయారు కావచ్చు; అతివాద పక్షం మనకు మిత్రుడుగా మారవచ్చు.

గ్రామాలలోని ధనికరైతు వర్గం, రైతాంగం చేసే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కొంత సహాయం చేయవచ్చు; భూస్వామ్య వ్యతిరేక వ్యవసాయ విప్లవంలో తటస్థం కావచ్చు.



అత్యంత విశ్వాసపాత్రమైన సహజ మిత్రులు; పైనా విప్లవ శక్తులలో ప్రధాన భాగం. కార్మికవర్గ నాయకత్వం క్రింద మాత్రమే పేద, మధ్య తరగతి రైతులు తమ విముక్తిని సాధించుకోగలుగుతారు; పేద, మధ్యతరగతి రైతులలో దృఢమైన సమైక్యతను నెలకొల్పడం ద్వారా మాత్రమే కార్మికవర్గం విప్లవాన్ని విజయం వైపు నడిపించగలుగుతుంది.... "రైతాంగం" అనే మాట ప్రధానంగా పేద, మధ్య తరగతి రైతులకే వర్తిస్తుంది". — మావో

**5. పెటీ బూర్జువాజీ :**

రైతాంగేతర పెటీ బూర్జువా వర్గంలో అధిక సంఖ్యలో మేధావులు, చిన్న వర్తకులు, చేతి పనివారు, యింకా అనేక వృత్తులు చేసుకునే ప్రజలు వుంటారు. వీరందరూ సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానం, బడా బూర్జువా వర్గాలచే పీడించబడి నానా బాధలుపడుతూ రోజు రోజు మరింత దరిద్రంలోకి దిక్కుమాలిన స్థితిలోకి నెట్టబడుతూ వుంటారు. కనుక, పెటీ బూర్జువా వర్గంలోని యీ సెక్షన్లు విప్లవ చోదక శక్తులలో తామూ ఒక భాగంగా వుంటూ విప్లవానికి ఒక నమ్మదగిన మిత్రులుగా వుంటారు.

రైతాంగేతర పెటీ బూర్జువా వర్గంలోని వివిధ సెక్షన్లను పరిశీలిద్దాం.

మేధావులు : విద్యార్థి - యువకులు - వీరు ప్రత్యేకమైన వర్గంగాని, అంతస్తుగాని కాదు. సామ్రాజ్యవాదానికి, బడా బూర్జువావర్గానికి చెందియుండి ఆ వర్గాల సేవకు అంకితమైన వారిని వదిలి మిగిలినవారు జీవిత సరళి దృష్ట్యాను, రాజకీయ అవగాహన దృష్ట్యాను పెటీ బూర్జువా వర్గానికి చెందినవారే. జనరల్‌గా వారెప్పుడూ విప్లవంపైపే మొగ్గి వుంటారు. బూర్జువా శాస్త్రీయ విజ్ఞానము, నిశితమైన రాజకీయ విజ్ఞానము లభించి యున్నందువల్ల వారు ప్రజాస్వామిక విప్లవంలో ప్రజలతో సంబంధాలు పెంచుకుని చాలా ప్రముఖ పాత్ర వహించగలుగుతారు. విప్లవకరమైన ఈ విద్యార్థిలోకం పాల్గొనకుండా దేశంలోని తదితర విప్లవ శక్తులు సుసంఘటితంగా కావడంగానీ, విప్లవ కార్యాచరణ విజయవంతంగా కొనసాగడం గాని సాధ్యంకాదు. అయితే వారు పెటీ బూర్జువా వర్గానికి చెందియున్నందువల్ల స్వీయ మానసిక తత్వానికి, వ్యక్తి అహంభావానికి తరుచుగా గురి అవుతారు. ఊహాజనితమైన ఆలోచ

వలలో మునిగి తేలడమూ, ఆచరణ, స్థిర సంకల్పం లోపించడమూ తరచుగా ఆ వర్గాలలో ద్యోతకమయ్యే బలహీనతలు. త్రికరణ శుద్ధిగా వారు విప్లవకర ప్రజా పోరాటాలలో పాల్గొన్నప్పుడే, పీడిత ప్రజలతో మమేకమై ఎలాంటి త్యాగం చేయ డానికయినా సిద్ధపడి వారి సేవకు దృఢ సంకల్పంతో అంకితమైనప్పుడే విద్యార్థులు పై బలహీనతలు అధిగమించగల్గుతారు. అప్పుడే విప్లవంలో వారు ప్రముఖ పాత్ర వహించగల్గుతారు.

చిన్న వ్యాపారస్తులు : సాధారణంగా వీరు ఒకరిద్దరిని పనిలో పెట్టుకుని లేదా అసలు పనివారే లేకుండా తామే స్వయంగా చిన్నచిన్న దుకాణాలను నడుపుకుంటూ వుంటారు. సామ్రాజ్యవాదం, బడా బూర్జువా వర్గం, వడ్డీ వ్యాపారస్తుల మూలంగా వీరు ఎప్పటికప్పుడు దివాళా తీస్తామనే భయంతో బతుకుతూ వుంటారు.

చేతిపనివారు : వీరు అసంఖ్యాకంగా వుంటారు. వీరు తమ స్వంత ఉత్పత్తి సాధనాలను కలిగివుండి తోడుగా పనివారి నెవ్వరినీ పెట్టుకోకుండా స్వయంగా పని చేసుకోవడమో లేదా ఒకర్నో యిద్దర్నో నేర్చుకునేవారినో సహాయం చేసే వాళ్ళను తోడు తీసుకోవడమో చేస్తారు. వీరి పరిస్థితి మధ్యతరగతి రైతుల పరిస్థితి లాగానే వుంటుంది.

వృత్తి చేసుకునే ప్రజలు : వీరు డాక్టర్లు యితర వృత్తులవాళ్ళు వుంటారు. వీరు యితర ప్రజలను దోచుకోరు; లేదా ఆ దోపిడీ అతి తక్కువగా వుంటుంది. వీరి పరిస్థితి చేతిపనివారి పరిస్థితిని పోలి వుంటుంది".

— మావో

## 6. మధ్యతరహా, చిన్నతరహా బూర్జువావర్గం :

మధ్యతరహా, చిన్న తరహా బూర్జువాజీ, అంటే జాతీయ బూర్జువాజీ ఒక వర్గంగానే ద్వంద్వ స్వభావం గల వర్గం. ఒక వైపు అది సామ్రాజ్యవాదం చేత పీడింపబడుతూ; భూస్వామ్య విధానపు సంకెళ్ళలో బందీయై తత్పర్యవసానంగా ఆ రెండింటితో వైరుధ్యం కలిగివుంటుంది. ఈ దృష్ట్యా అది విప్లవకర శక్తులలో ఒక టిగా వుంటుంది. కాని యింకొకవంక, దానికి సామ్రాజ్యవాదంతో యిప్పటికీ ఆర్థిక బంధనాలు ఉన్నాయి కనుకనూ, అది ఆర్థికంగా రాజకీయంగా గుల్ల కనుకనూ సామ్రాజ్యవాదాన్ని క్షుణ్ణంగా వ్యతిరేకించడానికి కావలసిన ధైర్యసాహసాలు దానికి



లేవు. జాతీయ బూర్జువాజీ, తాని ద్వంద్వ స్వభావం మూలంగా కొన్ని సమయాలలో కొంతమేరకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవంలో పాల్గొని ఆ మేరకు విప్లవకర శక్తి కావచ్చుకాని మరికొన్ని సమయాల్లో అది దళారీ బడా బూర్జువాజీని అనుసరిస్తూ ప్రతీఘాత విప్లవంలో దాని తోడుదొంగ అయ్యే ప్రమాదం వుంది.

## 7. అలగా శ్రామికవర్గం (లంపెన్ ప్రొలిటేరియట్) :

గ్రామీణ, పట్టణ నిరుద్యోగం వలన జీవనాధారం లేక అనేకమంది అడ్డ దారులు త్రొక్కి దొంగలు, దాదాలు, బిచ్చగాళ్ళు, పడుపు వృత్తులు యింకా అనేక రకాల తప్పుడు పనులు చేసే వాళ్ళు తలఎత్తారు. పట్టణాలలో వీరి సంఖ్య చాలా గణనీయమైన సంఖ్యలో వుంది. ఇప్పటికే పట్టణాలలోని దోపిడి వర్గాలు, వారికి ప్రాతినిధ్యం వహించే పాలకవర్గ రాజకీయ పార్టీలు రౌడీ ముఠాలుగా వారిని పెంచి పోషిస్తున్నారు. ఆ రౌడీ నాయకులు ప్రతి బస్తీలోనూ నిరుద్యోగంతో బ్రతుకు తెరువు లేక దుర్భరజీవితాన్ని గడుపుతున్న ఈ లంపెన్ కార్మికవర్గాన్ని దరిచేర్చి తమ అరాచక కృత్యాలలో వారిని యధేచ్ఛగా వాడుకుంటున్నారు. చివరకు పట్టణా లలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో గుండాయిజానికి; పౌరుల భద్రత విష యంలో ప్రమాదకరంగా తయారవుతున్నారు. అసంఖ్యాకమైన ఈ లంపెన్ యువ కులను సంఘటితపరచాలి. లేకుంటే మన దేశంలో వీరు అభివృద్ధి నిరోధకులకు తోడ్పడే ప్రమాదం వుంది. అయితే బలమైన విద్యార్థి ఉద్యమంగాని, బలమయిన ట్రేడ్ యూనియన్ వుద్యమంగాని నిర్మించగలిగితే తప్ప ఈ జనంలో ప్రవేశించడం అంత సులభంకాదు.

## 8. భూస్వామ్య వర్గం :

సామ్రాజ్యవాదుల పరిపాలనకు ప్రధానమైన సాంఘిక పునాది ఈ వర్గం. ఈ వర్గం గ్రామీణ ప్రజానీకాన్ని దోచుకోవడంలో, ఫ్యూడల్ అణచివేత పద్ధతులను వుపయోగిస్తూ భారత ప్రజల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతికాభివృద్ధికి ప్రధాన అడ్డం కిగా వున్నది. కాబట్టి నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఈ వర్గం లక్ష్యంగా (టార్గెట్) వుంటుంది.